

# నేటిధాత్రి ®

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY 2004-2026



బుధవారం 27-05-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 53 రూ॥ 6.00






# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

బుధవారం 27-05-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 53 రూ॥ 6.00




# అధికారుల పాపం... ప్రభుత్వానికి శాపం!




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


- అధికారుల చేతి వాటం.. ప్రభుత్వానికి శత గోపం..
- అధికారుల తొండి లెక్కలు... మిల్లర్లకు కాసుల మూటలు!





నేటిధాత్రి exclusive

- అధికారులు, మిల్లర్లు ఆడుతున్న ఆట.. ప్రభుత్వానికి వస్తున్న మాట!
- ఖజానాకు గండి.. అధికారుల తొండి!
- కాగితాలలో తెలంగాణ లెక్కలు..పక్క రాష్ట్రాల వడ్లు కొనుగోలు!!
- అధికారుల ఇష్టా రాజ్యం..మాయ మాష్చింద్ర భోజ్యం?
- అంతా అధికారులే చేస్తున్నారు!?
- తెలంగాణ రైతులను అరిగోస పెడుతున్నారు.
- వడ్లు ఎత్తక కుంటి సాకులు చెబుతున్నారు.
- ప్రభుత్వ పెద్దలకు తప్పుడు సమాచారం ఇస్తున్నారు.
- ప్రభుత్వాన్ని బద్నామ్ చేస్తున్నారు!

## పక్క రాష్ట్రాల నుంచి వచ్చే వడ్లకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారు.

## ఆ వడ్లు రాగానే అనుమానం రాకుండా చక చక కొంటున్నారు.

## తెలంగాణ రైతుల వడ్లు రోజుల తరబడి ఆపేస్తున్నారు!

- ప్రభుత్వం ఎంత చెబుతున్నా అధికారులే పెడ చెవిన పెడుతున్నారు.
- అంతా సవ్యంగా సాగుతున్నట్లు ప్రభుత్వానికి నివేదికలిస్తున్నారు.
- ప్రభుత్వ పెద్దలను బహిరంగానే మోసం చేస్తున్నారు.
- లారీల కేటాయింపుల్లో కూడా పొరుగు రాష్ట్రాల వడ్లకు వాడుతున్నారు.

## పెద్ద ఎత్తున మహారాష్ట్ర, ఛత్తిస్ ఘడ్ లనుంచి వడ్లు వస్తున్నాయి.

- అవతల వడ్ల కొనుగోలులో అధికారులు మునిగి తేలుతున్నారు.
- తెలంగాణ రైతుల వడ్లు పక్కన పెడుతున్నారు.

హైదరాబాద్, నేటిధాత్రి:

దేశానికి అన్నం పెట్టే రైతన్నను మోసం చేయడం అంటే తల్లిదండ్రులకు అన్యాయం చేసినట్లే. అవును ప్రభుత్వాలు రైతులకు మేలు చేయాలని, వారిని ఆదుకోవాలని,రైతుకు కష్టం రావొద్దని ఆలోచిస్తాయి. రైతు సంక్షేమం కోరుకుంటాయి. ఏ పాలకులైనా సరే రైతుకు అన్యాయం జరగొద్దని ఆరాటపడుతుంటాయి. కాని అవి అదికారులకు ఎప్పుడూ పట్టవు. కొనుగోలులో ఆవేదన మిగలకుండా పోదు. ప్రతి సారి ఇదే తంతు. ఆ పాలకులు,ఈ పాలకులు అని తేడా లేదు. ఏ పాలకుల కాలమైనా సరే అదికారుల మూలంగా పాలకులు బద్నామౌతూనే వుంటారు. కొనుగోలు వ్యవహారం వచ్చే సరికి అధికారులు చేసే విన్యాసాల మూలంగా, అక్రమాల కారణంగా ప్రభుత్వాలకు తలనొప్పులు తప్పవు. రైతులు ఇబ్బంది పడొద్దని ఎంత చెప్పినా అదికారులు వినిపించుకోరు. వారు చేయాల్సిన వారు చేస్తూనే వుంటారు. అక్రమాలకు పాల్పడుతూనే వుంటారు. ప్రభుత్వాన్ని నిందల పాలు చేస్తూనే వుంటారు. ఇప్పుడు కూడా అదే జరుగుతోంది. మరింత ఎక్కువగా జరుగుతోంది. రైతులను మోసం చేయడంలో అదికారులను మించిన వారు వుండరని మరోసారి నిరూపిస్తున్నారు. తెలంగాణలో రైతులకు ధాన్యం చేతికి వచ్చిన సుమారు నెల రోజులౌతోంది. ప్రభుత్వం ముందు చూపుతో అదికారులను గత మూడు నెలల నుంచి సన్నద్ధం చేస్తూనే వుంది. సిఎం. రేవంత్‌రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఎప్పటిప్పుడు అదికారులతో రివ్యూలు చేస్తూనే వున్నారు. దాన్యం కొనుగోలపై ఆదేశాలు జారీ చేస్తూనే వచ్చారు. అంతా సిద్దంగానే వున్నామంటూ అదికారులు ఎప్పటికిప్పుడు చెబుతూనే వచ్చారు. కాని నెల రోజులు గడుస్తున్నా కొనుగోళ్లలో జరుగుతున్న జ్యాపం మూలంగా ప్రభుత్వం విమర్శల పాలౌతోంది. అదికారుల అవినీతి అలసత్వం వల్ల ప్రభుత్వం అబాసు పాలౌతోంది. ఓ వైపు ఎండలు, మరో వైపు అకాల వర్షాలతో రైతులు కుదేలౌతున్నారు. ఇదే అదునుగా ప్రతిపక్షాలు రాజకీయం మొదలు పెట్టాయి. అయినా అదికారుల్లో చలనం లేదు. వాళ్లు ఏం చేయాలనుకుంటున్నారో అదే చేస్తున్నారు తప్ప, ప్రభుత్వ ఆదేశాలను పెద్దగా పట్టించుకుంటున్నట్లు కనిపించడం లేదు. పైగా రైతుల నుంచి వడ్లు కొనుగోలు వ్యవహారంలో మహా మోసానికి తెగబడుతున్నారు. తెలంగాణ రైతాంగానికి ఎట్టి పరిస్తితుల్లోనూ అన్యాయం జరగొద్దని, గిట్టు బాటు ధర విషయంలో ఏ మాత్రం అశ్రద్ద వహించొద్దని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. నిజానికి ఇది రైతులకు మేలు చేయాలి. కాని అదికారులకు వరమైపోతోంది. రైతులకు మద్దతు ధర అందిస్తున్న తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం కొందరు అదికారులకు కాసుల వర్షం కురిపిస్తోంది. ఏటా కొన్ని కోట్ల ఆదాయాన్ని అదికారులకు తెచ్చిపెడుతోంది. ప్రభుత్వ ఖజానాకు గండికొడుతున్నారు. కొందరు అక్రమార్కులు, అదికారులతో కుమ్మక్కై తెలంగాణ ఖజానకు బొక్క పెడుతున్నారు. మహారాష్ట్ర, చత్తీస్‌ఘడ్‌లలో రైతుల నుంచి కొంత మంది అక్రమార్కులు వడ్లు తక్కువ ధరకు సేకరిస్తున్నారు. అక్కడి నుంచి వడ్లను తెచ్చి తెలంగాణలో విక్రయిస్తున్నారు. అదే సమయంలో తెలంగాణలోని రేషన్ బియ్యాన్ని ఇక్కడ తక్కువ ధరలకు కొనుగోలు చేసి, మహారాష్ట్రలో అమ్ముకుంటున్నారు. ఇలా రెండు రకాలుగా అక్రమార్కులు లబ్ది పొందేందుకు తెలంగాణ సివిల్ సప్లై అదికారులు సహకరిస్తున్నారు. కొంత మంది అక్రమార్కులు రైతు పేరిట ధాన్యం తీసుకొచ్చి అమ్ముకుంటున్నారు. వారికి సివిల్ సప్లై అదికారులు దగ్గరుండి సహకరిస్తున్నారు. మహారాష్ట్ర, చత్తీస్‌ఘడ్‌కు రాష్ట్రాలకు సమీపంలో వున్న దాన్యంకొనుగోలు కేంద్రాలకు పెద్దఎత్తున ఆయా రాష్ట్రాల నుంచి అక్రమార్కులు దాన్యం ప్రతీ సీజన్‌లో తరలిస్తుంటారు. అందుకు అదికారులు పూర్తిగా సహకరిస్తుంటారు. అలా అక్రమార్కులు తెచ్చిన వడ్లను తెలంగాణ రైతులను పక్కన పెట్టి వారివి కొనుగోలు చేస్తుంటారు. కొన్ని సంవత్సరాలుగా ఆ అక్రమ వ్యవహారం సాగుతూనే వుంది. కాని పట్టించుకునేవారు లేరు. యదేచ్చగా ఇలాంటి అక్రమ వ్యాపారం వల్ల కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన తెలంగాణ రైతుల ధాన్యం కొనుగోలు ఆలస్యమైపోతోంది. అదే సమయంలో వర్షం పరిడితే తెలంగాణ రైతులు మరింత నష్టపోతున్నారు. ఈ విషయం ఉన్నతాధికారులకు తెలియకుండా జరుగుతున్నదేమీ కాదు. అందరికీ తెలుసు. అయినా ఎవరూ పట్టించుకోకపోవడంతో తెలంగాణ రైతులు అన్యాయమైపోతున్నారు. మహారాష్ట్ర, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల కన్నా తెలంగాణలో వరికి మద్ధతు ధర చాలా తక్కువ. దాంతో అక్రమార్కులు ఆయా రాష్ట్రాల రైతులనుంచి తక్కువ దరకు వడ్లు కొనుగోలు చేస్తారు. తెలంగాణలో క్వింటాలకు ప్రభుత్వం రూ.2400 వరకు చెల్లిస్తోంది. ఇదే అదునుగా ఆ రెండు రాష్ట్రాలనుంచి పెద్దఎత్తున దాన్యం రవాణా చేస్తున్నారు. తెలంగాణ రైతుల ఖాతాలతో అదికారులు ఆ వడ్లను కొనుగోలు చేస్తున్నారు. ఇలా అక్రమార్కులకు ఒక్క లారీకి కనీసం ఎంత కాదన్నా, 2లక్షల వరకు లాభం చేకూరుతుంది. అందులో అదికారులు తమ వాటా తీసుకొని పొరుగు రాష్ట్రాల వడ్లను వడివడిగా కొనుగోలు చేస్తున్నారు. దాంతో తెలంగాణ రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తెలంగాణ రైతుల పేరిట ట్రక్ షీట్లను తయారు చేసి, రైస్ మిల్లులకు తరలిస్తున్నారు. ఇలా పొరుగు రాష్ట్ర వడ్లను కొనుగోలు చేస్తూ తెలంగాణ రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించిన కొంత మంది రైతులు అదికారుల మీదకు తిరగబడ్డారు. మంథని ప్రాంతానికి సమీపంలో వున్న మల్లేపల్లి, మహబూబ్ పల్లి గ్రామాల రైతులు జరుగుతున్న వ్యవహారాన్ని విజిలెన్స్ అదికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన విజిలెన్స్ అదికారులు మల్లేపల్లి కొనుగోలు కేంద్రంలో రికార్డులను తనిఖీలు చేసి, వ్యవహారాన్ని నిగ్గు లేల్చారు. రైతులు చెప్పింది నిజమే అని తేల్చేశారు. అలా అక్రమంగా కొనుగోలు చేసిన వడ్లను సమీపంలోని సుల్తానాబాద్ రైస్ మిల్లుకు తలరించినట్లు కూడా గుర్తించారు. అదే సమయంలో మహబూబ్ పల్లి, నగరం పల్లిలలో కూడా ఇదే విధమైన కొనుగోళ్లను విజిలెన్స్ అదికారులు గుర్తించారు. ఇలాంటి దందా సాగించడానికి ముందే అదికారులే దగ్గరుండి కొనగోలు కేంద్రాలలో రైతుల పేరిట వుండే అదార్, పట్టాదారు పుస్తకాలు, బ్యాంక్ అకౌంట్ల వివరాలు సేకరిస్తారు. వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. అక్రమార్కులు తెచ్చిన వడ్లను రైతుల ఖాతాలలలో జమ చేస్తారు. కొంత మంది రైతులను అదికారులు బెదిరించి, కొంత సొమ్ము ఇస్తామని నచ్చ చెప్పి ఇలాంటి అక్రమాలకు పాల్పడుతుంటారు. అమాయకులైన రైతులు నయానో, భయానో వీటికి ఒప్పుకుంటారు. తమకు ఎంత కొంత పర్సంటేజ్ వస్తుందన్న ఆలోచనతో రైతులు ఒప్పుకోక తప్పడం లేదు. ఇదే అక్రమార్కులు అటు వడ్లనే కాదు, ఇటు రేషన్ బియ్యం కూడ సేకరిస్తుంటారు. సివిల్ సప్లయ్ అదికారుల అండదండలతో ప్రభుత్వానికి నష్టం చేస్తున్నారు. ప్రభుత్వం రేషన్ ద్వారా పేదలకు అందజేస్తున్న సన్న బియ్యం ఊరూరు తిరిగి సేకరిస్తుంటారు. గట్టుచప్పుడు కాకుండా మొత్తం బియ్యాన్ని మహారాష్ట్రకు తరలించి సొమ్ము చేసుకుంటారు. అందుకు సివిల్ సప్లయ్ అదికారులు సహకరిస్తుంటారు. ఇలాంటి అక్రమ వ్యాపారాలను అడ్డుకోవాల్సిన అదికారులే దగ్గరుండి సహకరిస్తున్నారన్న ఆరోపణలు అనేకం వున్నాయి. ప్రభుత్వం, విజిలెన్స్ అదికారులు జరుగుతున్న అక్రమాలపై దృష్టిపెడితే ప్రభుత్వానికి కొట్ల రూపాయలు ఆదా చేయొచ్చు. ముఖ్యంగా సివిల్ సప్లై అదికారులు ఇళ్ల మీద దాడి చేస్తే అసలు గుట్టు బైట పడొచ్చు. అన్ని శాఖల అధికారుల ఇళ్ల మీద రైడ్ చేసే ఏసిబి అదికారులు సివిల్ సప్లై అదికారుల జోలికి ఎందుకు వెళ్లరో అర్దం కావడం లేదు. రెవిన్యూ, మున్సిపల్, రిజిస్ట్రేషన్ శాఖలోనే అవినీతి జరుతుందని అనుకుంటారు. కాని ఆశాఖలకు మించి అవినీతి సివిల్ సప్లై శాఖలో జరుగుతుంది. ఏక కాలంలో ఏబిసి సివిల్ సప్లైకి చెందిన డిఎం స్ధాయి అదికారుల ఇళ్ల మీద రైడ్ చేస్తే కొన్ని వేల కోట్ల రూపాయల ఆస్తులు బైట పడతాయని అంటున్నారు.




మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ, నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

22ND ANNIVERSARY

"నేటిధాత్రి" 22వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్లు" దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ "22 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ, నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999




# నేటిధాత్రి
తెలుగు వార్త పత్రిక
22ND ANNIVERSARY





బుధవారం 27-05-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 53 రూ॥ 6.00


# అక్షర ప్రగతి పథంలో నేటిధాత్రి




పదునైన అక్షరం, చైతన్యవంతమైన భావం ఈ సమాజానికి అవసరమని, కలం, కాగితం చేత పట్టుకొని **"నేటిధాత్రి"** పత్రిక ప్రయాణం ప్రారంభించి **"22 వసంతాలు"**.

తెలంగాణా ఉద్యమాన్ని తన భుజాల మీద మోస్తూ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ముందుకు సాగుతోంది. ఉద్యమం కోసం **"నేటిధాత్రి"** తనకు తాను సర్వస్వం త్యాగం చేసింది.

తెలంగాణా కోసం, ఆత్మ గౌరవం కోసం, తెలంగాణ అస్తిత్వం కోసం **"నేటిధాత్రి"** అక్షర పోరాటం ముందుండి చేసింది. ఇప్పుడు తెలంగాణ వికాసం కోసం సాగుతోంది. ప్రజా గొంతుకై నిటారుగా నిలబడుతోంది.

అందుకు **"నేటిధాత్రి"** కోసం ఎందరో **ఆత్మీయులు, శ్రేయోభిలాషులు, స్నేహితులు, సన్నిహితులు, సమాజ సేవకులు, మేధావులు, వ్యాపారులు, అధికారులు** ఇలా అన్ని రంగాలకు చెందిన సేవాతత్పరులు చేయూతనందిస్తూ వచ్చారు. వాళ్లందరికీ అక్షరాభివందనాలు, కృతజ్ఞతలు.

ఈ మీ సహకారం ఎల్లప్పుడూ ఉండాలని **"నేటిధాత్రి"** పత్రిక **22 వసంతాల** సందర్భంగా మీ అందరి సహాయ, సహకారాలతో మరింత ముందుకు సాగేలా ఆశీర్వదించాలని...

**అక్షర వేడుకతో...**



మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
CEO, నేటిధాత్రి9 TV
డైరెక్టర్, ధాత్రి గ్రూప్స్

మీ
**కట్టా రాఘవేందర్ రావు**
చీఫ్ ఎడిటర్ - నేటిధాత్రి
CEO, ధాత్రి గ్రూప్స్



# నేటిధాత్రి ®

నిష్పక్షపాత కళ్ళు నిజమైనది

22ND ANNIVERSARY

తెలుగు వార్త పత్రిక



బుధవారం 27-05-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 53 రూ॥ 6.00







## గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమే

# స్వర్ణాంధ్ర లక్ష్యం

- స్వర్ణాంధ్ర విజన్-2047 లక్ష్యాలపై సీఎం చంద్రబాబు సమీక్ష.. వ్యవసాయ అనుబంధ రంగాలపై కీలక చర్చ
- రైతులకు ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశం



అమరావతి, నేటిధాత్రి:

ఏపీ నారా చంద్రబాబు నాయుడు ఈరోజు (మంగళవారం) అమరావతిలోని తన క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయ అనుబంధ రంగాలపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. 'స్వర్ణాంధ్ర విజన్ 2047'లో భాగంగా ప్రాథమిక రంగ అభివృద్ధికి సంబంధించిన ఆరు కీలక మిషన్లపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశానికి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, సీఎస్ సాయిప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, కార్పొరేషన్ చైర్మన్లు హాజరయ్యారు. వ్యవసాయం, హార్టికల్చర్, ఆక్వాకల్చర్, మార్కెటింగ్, పశుసంవర్ధక శాఖల పనితీరు, భవిష్యత్తు కార్యాచరణపై సీఎం చంద్రబాబు చర్చించారు.

ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో నమోదవుతున్న వర్షపాతం పరిస్థితులు, సాగునీటి లభ్యత, రైతులకు విత్తనాల పంపిణీ, పంటల ప్రణాళిక వంటి అంశాలపై సీఎం ప్రత్యేక దృష్టి సారించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా వ్యవసాయ రంగంలో సాంకేతికత వినియోగం, ఉత్పాదకత పెంపు, మార్కెటింగ్ సౌకర్యాల విస్తరణ, ఎగుమతుల అవకాశాలపై కూడా సమావేశంలో చర్చించారు. రైతుల ఆదాయం పెంచే దిశగా ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతోందని అధికారులు వెల్లడించారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా వ్యవసాయ అనుబంధ రంగాలను బలోపేతం చేయడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత అభివృద్ధి చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు.



## ఢిల్లీలో 'అప్నాపన్' పుస్తకావిష్కరణ..

# హాజరైన మంత్రి లోకేశ్

- మాజీ ప్రధాని దేవేగౌడ, వెంకయ్య నాయుడు ఆవిష్కరణ
- మోదీతో తన అనుభవాలను పుస్తకంలో పొందుపరిచిన కేంద్ర మంత్రి



న్యూఢిల్లీ, నేటిధాత్రి:

ఢిల్లీలో జరిగిన 'అప్నాపన్ మై ఎక్స్‌పీరియెన్సెస్ విత్ నరేంద్ర మోదీ' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రచించిన ఈ పుస్తకం ప్రధానమంత్రి నరేంద్రమోదీతో తనకు ఉన్న అనుబంధం, అనుభవాల ఆధారంగా రూపొందించారు.

భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి (×జూ=) ఆవరణలో ఈరోజు (మంగళవారం) ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు మాజీ ప్రధాని హెచ్‌డీ దేవగౌడ, మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు ముఖ్య అతిథులుగా హాజరై 'అప్నాపన్' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాతో పాటు పలువురు కేంద్ర మంత్రులు, ఎంపీలు, బీజేపీ నాయకులు, పలువురు సాహితీ ప్రముకులు పాల్గొన్నారు. మంత్రి నారా లోకేశ్ ఈ సందర్భంగా పలువురు జాతీయ నాయకులతో సమావేశమై శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాని మోదీ నాయకత్వం, వ్యక్తిత్వం, ప్రజలతో ఆయనకు ఉన్న అనుబంధంపై శివరాజ్ సింగ్ చౌహాన్ తన అనుభవాలను ఈ పుస్తకంలో వివరించినట్లు కార్యక్రమంలో ప్రసంగించిన నేతలు చెప్పారు.

# దుష్ప్రచారంపై చర్యలు తీసుకోవాలి

## డీజీపీని కలిసి ఫిర్యాదు చేసిన ప్రొఫెసర్ నాగేశ్వర్

హైదరాబాద్, నేటిధాత్రి:

తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్‌ను ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు, మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్ కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, సామాజిక మాధ్యమాల్లో తనపై జరుగుతున్న దుష్ప్రచారంపై చర్యలు తీసుకోవాలని డీజీపీని కోరినట్లు తెలిపారు. తన వ్యాఖ్యలను ఇప్పటికే ఉపసంహరించుకున్నానని పేర్కొన్నారు.ఇటీవల ఓ టెలివిజన్ చర్చలో జనసేన అధినేత, ఏపీ ఉప



ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌పై చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా చర్చనీయాంశంగా మారాయి. ఈ నేపథ్యంలో పలు చోట్ల కేసులు నమోదయ్యాయి. అయితే ఏపీ పోలీసులు తనకు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని నాగేశ్వర్ స్పష్టం చేశారు. తన అరెస్టుపై జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని తెలిపారు.





# 30 లక్షల డిమాండ్.. ఏసీబీ వలలో తహసీల్దార్



నాలా కన్వెన్షన్ కోసం డబ్బులు డిమాండ్ చేసి పట్టుబడ్డ తహసీల్దార్ సుచరిత

- ఎకరాకు లక్ష చొప్పున 30 ఎకరాలకు 30 లక్షలు డిమాండ్ తహసీల్దార్ సుచరిత
- తాసీల్దార్ డ్రైవర్ డబ్బులు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు
- ఇంకా దర్యాప్తు కొనసాగిస్తున్నాం పూర్తి వివరాలు త్వరలో తెలియజేస్తాం ఎసిబి డిఎస్పి రంగారెడ్డి రేంజ్ ఆనంద్ కుమార్

శామీర్ పేట, నేటిధాత్రి:

నాలో కన్వెన్షన్ కోసం డబ్బులు డిమాండ్ చేసిన షామిపేట తహసిల్దార్ సుచరితను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. షామీర్పేట తాసిల్దార్ కార్యాలయంలో గత కొన్ని

# చేవెళ్ల ప్రకటనతో మోసం.. లంబాడీల ఆగ్రహం!

- చేవెళ్ల ప్రకటనతో ఎస్సీ, ఎస్టీలకు కాంగ్రెస్ మోసం
- అమలు చేయకుంటే ఢిల్లీ ముట్టడి : హరీశ్ రావు





- హామీలు ఇచ్చి చేతులకు బేడీలు వేసింది కాంగ్రెస్!
- పోడు భూముల పేరుతో భారీ మోసం!
- 50 వేల ఎకరాల భూములపై ప్రభుత్వ దాడి!?
- లంబాడీల ఆత్మగౌరవ పోరాటానికి నగారా
- లంబాడీల తిరుగుబాటుకు సిద్ధం కావాలి : హరీశ్ రావు
- చేవెళ్ల హామీలు గాలిలో.. గిరిజనుల్లో ఆగ్రహ జ్వాలలు
- లంబాడీలకు అన్యాయం చేస్తే రాజకీయ సమాధే!

హైదరాబాద్, నేటిధాత్రి:

చేవెళ్ల ప్రకటన పేరుతో ఎస్సీ, ఎస్టీలకు ఎన్నో హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఉప సభాపక్ష నేత హరీశ్ రావు విమర్శించారు. ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన లంబాడీ హక్కుల పోరాట సమితి ఆందోళన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ముందు చేతులు జోడించి హామీలు ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వచ్చిన తర్వాత లంబాడీలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు.

పోడు భూములకు పట్టాలు ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఒక్క ఎకరానికి కూడా పట్టా ఇవ్వలేదని అన్నారు. పైగా పరిశ్రమల పేరుతో 50 వేల ఎకరాల ఎస్సీ, ఎస్టీ భూములను లాక్కున్నారని మండిపడ్డారు. భూముల కోసం పోరాటం చేసిన లంబాడీలపై కేసులు పెట్టి, పలువురిని జైళ్లకు పంపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చేవెళ్ల ప్రకటనలో ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా అమలు కాలేదని, ఎస్సీ-ఎస్టీ సంస్థల ద్వారా ప్రజలకు ఎలాంటి సహాయం అందలేదని పేర్కొన్నారు. ఉద్యోగాలు, కాంట్రాక్టుల్లో రిజర్వేషన్లు, వెనుకబడిన ఖాళీల భర్తీ, విద్యా సహాయం వంటి అంశాల్లో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనుల కోసం తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిందని, పోడు భూములకు లక్షల ఎకరాల పట్టాలు ఇచ్చిందని, విద్యా ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించిందని గుర్తు చేశారు. చేవెళ్ల ప్రకటనను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, అమలు చేయకపోతే తండాల నుంచి పెద్ద ఎత్తున ఢిల్లీ వెళ్లి ఖర్గే ఇంటి ముందు ఆందోళన చేపడతామని హెచ్చరించారు. "ఇందిరా పార్క్‌లో ప్రారంభమైన ఈ పోరాటం ప్రతి తండాకు చేరాలి" అని పిలుపునిచ్చారు.

# శంషాబాద్‌లో రూ.1000 కోట్ల భూకుంభకోణం!?

హైదరాబాద్, నేటిధాత్రి:

శంషాబాద్‌లో వెయ్యి కోట్ల రూపాయల విలువైన భూములకు సంబంధించిన భారీ కుంభకోణం జరిగిందని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ సర్వే నంబర్లు 173 నుంచి 183 మధ్య ఉన్న 170 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేసే కుట్ర జరిగిందన్నారు. ఆ భూమి ప్రభుత్వ భూమి అని ఆర్డీవో తహశీల్దార్‌కు నివేదిక ఇచ్చారని, ప్రొహిబిటరీ జాబితా 22ఏలో చేర్చాలని సూచించారని చెప్పారు. ఇదే





విషయాన్ని జనవరి 30, 2026న హైకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో కూడా పొందుపరిచారని పేర్కొన్నారు. అయితే ఫిబ్రవరి 24న తహశీల్దార్ అదే భూమిని ప్రభుత్వ భూమిగా తేల్చి, నాలుగు రోజుల తర్వాత ఫిబ్రవరి 28న ప్రైవేటు భూమిగా నిర్ణయించడం అనుమానాలకు తావిస్తోందన్నారు. ఆర్డీవో, తహశీల్దార్ వేర్వేరు నివేదికలు ఇచ్చినప్పటికీ వాటిని హైకోర్టుకు ఎలా

- 170 ఎకరాల ప్రభుత్వ భూమి పట్టాగా ఎలా మారింది?
- సిట్ లేదా సీఐడీ విచారణ జరిపించాలని హరీశ్ రావు డిమాండ్

సమర్పించారని, కలెక్టర్ ఎలా ఆమోదించారని ప్రశ్నించారు. భూ భారతిలో భూమి ఎంట్రీ చేయాలంటే ఆర్డీవో అనుమతి తప్పనిసరి అయినప్పటికీ, ఎమ్మార్వో ఆదేశాల మేరకే భూమి నమోదు కావడం వెనుక పెద్ద కుట్ర ఉందని ఆరోపించారు. వెయ్యి కోట్ల విలువైన భూముల వ్యవహారంలో అధికారులు, ప్రభుత్వ పెద్దల ప్రమేయం ఉందా అనే అంశంపై సిట్ లేదా సీఐడీతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఇందులో బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, భూమిని తిరిగి నిషేధిత జాబితాలో చేర్చాలని కోరారు.

అదేవిధంగా జగిత్యాలలో ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌పై విధించిన సస్పెన్షన్‌ను కూడా తీవ్రంగా ఖండించారు. రైతుల సమస్యలపై స్పందించడం తప్పు కాదని, ప్రజాస్వామ్యంలో మాట్లాడే హక్కును అణచివేయడం సరైంది కాదన్నారు. సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేయాలని, లేకుంటే ఆర్టీసీ డ్రైవర్‌కు బీఆర్ఎస్ న్యాయపోరాటం, ప్రత్యక్ష పోరాటంలో అండగా ఉంటుందని స్పష్టం చేశారు.



# రేవంత్ రెడ్డి కర్కోటక సీఎం

## : కల్వకుంట్ల కవిత

- డీ ఎస్పీ అధ్యక్షుడు విశారదన్, వెలుగుమట్ల, ట్రిపుల్ ఆర్, పరిగి ఇండస్ట్రియల్ పార్క్ బాధితులతో కలిసి తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో కవిత సమావేశం
- వెలుగుమట్ల, ట్రిపుల్ ఆర్, పరిగి బాధితులకు న్యాయం చేయాలని గవర్నర్‌కు వినతి

హైదరాబాద్, నేటిధాత్రి:

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పట్ల అత్యంత దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత తీవ్ర విమర్శలు చేశారు. ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షుడు విశారదన్ మహారాజ్, వెలుగుమట్ల ఇండ్ల కూల్చివేత బాధితులు, ట్రిపుల్ ఆర్ నిర్వాసితులు, పరిగి మండలం కడ్లాపూర్ పారిశ్రామిక ప్రాంత బాధితులతో కలిసి గవర్నర్ శివప్రతాప్ శుక్లాను కలిశారు. వెలుగుమట్లలో ఇళ్ల కూల్చివేతలు, ట్రిపుల్ ఆర్ మార్గ మార్పులు, పరిగి పారిశ్రామిక ప్రాంతం పేరుతో పేదల భూములను స్వాధీనం చేసుకునే ప్రయత్నాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు.

### "వంద రూపాయల చీర ఇచ్చి కోటీశ్వరులమంటారా?"

ముఖ్యమంత్రి వంద రూపాయల చీర ఇచ్చి మహిళలను కోటీశ్వరులను చేశామంటూ అబద్ధాలు చెబుతున్నారని కవిత విమర్శించారు. వెలుగుమట్లలో ఇళ్ల కూల్చివేతల వల్ల కుటుంబాలు తీవ్ర మానసిక వేదనకు గురయ్యాయని, ఒక మహిళకు గర్భస్రావం కూడా జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.

### గవర్నర్ హామీపై ఆశాభావం

బాధితుల సమస్యలపై గవర్నర్ పూర్తిస్థాయిలో విన్నారని, సంబంధిత నివేదికలు తెప్పించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని కవిత తెలిపారు. ప్రభుత్వం స్పందించకపోతే మళ్లీ ఉద్యమ బాట పడతామని స్పష్టం చేశారు.

### లక్ష ఎకరాల భూములపై కుట్ర : విశారదన్

రాష్ట్రంలో లక్ష ఎకరాల భూములను స్వాధీనం చేసుకునేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షుడు విశారదన్ మహారాజ్ ఆరోపించారు. ఫోర్త్ సిటీ, ట్రిపుల్ ఆర్, పారిశ్రామిక కారిడార్ పేరుతో భూ దోపిడీ జరుగుతోందని అన్నారు.

# తమలపాకులు,నిమ్మకాయల దండలతో ప్రత్యేక అలంకరణ



**పరకాల, నేటిధాత్రి:** పరకాల మండలంలోని మల్లక్కపేట గ్రామంలో గల శ్రీ భక్తఆంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు కాటూరి జగన్నాథ చార్యులు స్వామివారికి తమలపాకులు,నిమ్మకాయలతో ప్రత్యేక దండలు సమర్పించి విశేష అలంకరణ చేశారు.ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఆలయంలో భక్తిశ్రద్ధల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించగా దేవాలయం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.

# కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించా

## ఎఐసీసీటీయు భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కన్నూరు దానియల్



**భూపాలపల్లి, నేటిధాత్రి:** పెట్రోల్, డీజిల్ డీజిల్ గ్యాస్ పెంచిన ధరలు తగ్గించాలని ఎఐసీసీటీయు భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కన్నూరి దానియల్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పేద ప్రజల నడ్డి విరిచే విధంగా పెట్రోల్, డీజిల్ ,గ్యాస్ ధరలను అమాంతం పెంచేయడం దుర్మార్గమన్నారు. పెట్రోలు, డీజిల్ రేట్లు పెరగడం వలన రవాణా చార్జీలు పెరిగి నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశానంటే ప్రమాదం ఉందన్నారు. రోజువారి ఖర్చులు పెరిగి సామాన్య ప్రజల బతుకు భారంగా మారి అర్థాకలితో అలమట్టించే రోజులు పునరావృత్తం అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు చాలీచాలని జీతాలతో బతుకుతున్న ప్రజలపై భారాలు మోపే ప్రభుత్వాలను గద్దె దింపితే తప్ప ప్రజల బతుకులు మారవన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి అధిక ధరలను నియంత్రించి ప్రజలపై భారాలు తగ్గించాలన్నారు. వారు డిమాండ్ చేశారు

# పర్యావరణాన్ని పరిరక్షించడం మనందరి బాధ్యత,

## కౌన్సిలర్ నామ శరవంతి రవికరణ్ అన్నారు.



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 27వ వార్డులో పర్యావరణ పరిరక్షణ కోసం వార్డు కౌన్సిలర్ నామా శరవంతి రవికరణ్ ఒక ప్రత్యేక ప్రచారాన్ని ప్రారంభించారు. ప్రజలలో అవగాహన కల్పించేందుకు వార్డులోని పలుచోట్ల హోర్డింగ్‌లను ఏర్పాటు చేశారు. కౌన్సిలర్ వార్డులో ఇంటింటికీ వెళ్లి, చెత్తను బహిరంగ ప్రదేశాలలో వేయవద్దని, మున్సిపాలిటీ చెత్త సేకరణ ఆటోలో వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు గులాబీలను అందజేసి, సహకరించాలని కోరారు.బహిరంగ ప్రదేశాల్లో పారవేసిన చెత్తలోని ప్లాస్టిక్ వ్యర్థాలను తినడం వల్ల వివిధ జంతువులు మరణిస్తున్నాయని ఆయన ప్రజలకు తెలిపారు. అదేవిధంగా, మురుగు కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయి, మురికి నీటి ప్రవాహానికి ఆటంకం కలిగిస్తున్నాయని, దీనివల్ల కొన్ని చోట్ల నీరు నిలిచిపోయే సమస్యలు తలెత్తుతున్నాయని ఆయన చెప్పారు. వార్డు 27ను పరిశుభ్రమైన, ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దేందుకు మున్సిపాలిటీకి పూర్తి సహకారం అందించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# పీఎస్ ఎదుట ఎల్గోయి గ్రామస్తుల నిరసన..

## దొంగతనం కేసులో ఫిర్యాదు తీసుకోలేదని ఆరోపణ.... బాధితులను సముదాయించి ఫిర్యాదు స్వీకరణ....



**జహీరాబాద్, నేటిధాత్రి:**

ఝరాసంగం, మే 26: దొంగతనం కేసులో ఫిర్యాదు తీసుకునేందుకు నిరాకరించారంటూ సంగారెడ్డి జిల్లా ఝరాసంగం పోలీస్ స్టేషన్ ఎదుట ఎల్గోయి గ్రామస్తులు సోమవారం దిగారు. బాధితురాలు, గ్రామస్తుల కథనం ప్రకారం.. ఎల్గోయి గ్రామానికి చెం దిన ఇద్దరు మహిళలు పొలం పనులకు వెళ్లిన సమయంలో నర్సమ్మ అనే వృద్ధురాలిని గుర్తు తెలియని



దుండగులు భయభ్రాంతులకు గురిచేసి ఆమె నుంచి తులం బంగారు గుండ్లు, కాళ్లకు ఉన్న వెండి కడియాలను బల వంతంగా దోచుకెళ్లారని తెలిపారు. ఈ విష యమై ఫిర్యాదు చేసేందుకు బాధితురాలు స్థానిక పోలీస్ స్టేషన్కు రాగా, అక్కడి సిబ్బం ది కేసు నమోదుకు నిరాకరించారని ఆరోపిం చింది. ఘటన జరిగిన ప్రాంతాన్ని పరిశీలిం చాలనే నేపంతో ఎస్సై పటేల్ క్రాంతి కుమార్ బాధితురాలిని తీసుకెళ్లి అక్కడే వదిలిపెట్టి రావడంపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితురాలి ఫిర్యాదును స్వీకరించిఆమెకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ పోలీస్ స్టేషన్ ఎదుట ప్రధాన రహదారిపై బై తాయించారు. దీంతో అక్కడ కొంతసేపు తీ వ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నది. అనంతరం ఎస్సై వారితో మాట్లాడి సర్దిచెప్పారు. బాధితురాలు నర్సమ్మ నుంచి ఫిర్యాదు స్వీకరించి, విచారణ జరుపుతామన్నారు. గ్రామానికి చెందిన పలువురు మహిళలు భారీ సంఖ్యలో హాజరై నిరసన తెలిపారు.

# సింగరేణి పరిరక్షణకు యువ కార్మికులు ముందుకు రావాలి

## ఎఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకుడు చంద్రగిరి శంకర్



**భూపాలపల్లి, నేటిధాత్రి:** సింగరేణి సంస్థను ప్రభుత్వాలు ఆర్థిక వనరుగా ఉపయోగించడం ఆందోళనకరమని ఎఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకుడు చంద్రగిరి శంకర్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో కూడా సింగరేణిపై ఇంత భారం వేయలేదని, ప్రస్తుతం సింగరేణి నిధులను ప్రభుత్వ అవసరాలకు మళ్లించడం వల్ల సంస్థ భవిష్యత్తు ప్రమాదంలో పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కరోనా కిట్లు, మెడికల్ కాలేజీలు, గురుకుల పాఠశాలలు వంటి ప్రభుత్వ కార్యక్రమాలకు సింగరేణి నిధులు వినియోగించడం సరైన విధానం కాదన్నారు. సీఎస్ఆర్, డీఎంఎఫ్‌టీ నిధులు సింగరేణి ప్రాంతాల అభివృద్ధికే వినియోగించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ ఏర్పడిన తర్వాత 20 గనులు మూతపడ్డాయని, ఒక్క కొత్త గని కూడా ప్రారంభం కాలేదని తెలిపారు. ఒకప్పుడు 1.20 లక్షల మంది కార్మికులు పనిచేసిన సింగరేణిలో ప్రస్తుతం ఉద్యోగుల సంఖ్య 40 వేలకే పరిమితమైందని అన్నారు.యువ కార్మికులను "జనరల్ అసిస్టెంట్" పేరుతో అన్ని పనులు చేయించుకుంటూ వారి హక్కులను నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. జనరల్ అసిస్టెంట్లను "మల్టీ జాబ్ వర్కర్స్"గా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు.సింగరేణి పరిరక్షణ కోసం యువత ముందుకు రావాలని, కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని చంద్రగిరి శంకర్ కోరారు.

# ఆటో బోల్తా.. ఇద్దరికి తీవ్ర గాయాలు..



**జహీరాబాద్, నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం కుప్పానగర్ బిమచునూర్ శివారులో మంగళవారం ఆటో బోల్తా పడటంతో ఇద్దరు మహిళలు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు, 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. ఝరాసంగం గ్రామానికి చెందిన బల్లమ్మ , సంగమ్మ అనే ఇద్దరు మహిళలు ఉదయం కూరగాయలు కొనుగోలు చేసేందుకు జహీరాబాద్కు వెళ్లారు. తిరిగి వస్తున్న సమయంలో ఆటో అదుపుతప్పి ఆటో బోల్తా పడింది. ఘటనను గమనించిన స్థానికులు వెంటనే 108 సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని గాయపడిన ఇద్దరు మహిళలను జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.సంగమ్మ అనే మహిళకు రెండు చోట్ల కాలు విరగగా, మరో మహిళకు తీవ్ర గాయాలైనట్లు సమాచారం.

# ఆదిత్య బిర్లా హెల్త్ ఇన్సూరెన్స్ ఆర్థిక భరోసా



## బాధిత కుటుంబానికి రూ.10 లక్షల చెక్ అందజేత

**పెద్దపల్లి, నేటిధాత్రి:** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పాలసీదారుడి కుటుంబానికి ఆదిత్య బిర్లా హెల్త్ ఇన్సూరెన్స్ సంస్థ ఆర్థిక భరోసానిచ్చింది. పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గుండ్లపల్లికి చెందిన పెద్ది రెడ్డి శ్రీధర్ రెడ్డి గతంలో రోడ్డు ప్రమాదంలో మరణించగా.. ఆయన పేరుతో ఉన్న రూ.10 లక్షల ప్రమాద బీమా క్లెయిమ్ మొత్తాన్ని నామినీ,భార్య వినోద రెడ్డి ఖాతాకు నెఫ్ట్ ద్వారా బదిలీ చేశారు.సోమవారం గుండ్లపల్లిలో సర్పంచ్ సమక్షంలో జరిగిన కార్యక్రమంలో కరీంనగర్ కంపెనీ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ బొద్దుల విష్ణు ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ హెల్త్,యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని,పాలసీ తీసుకునే సమయంలో నిబంధనలు,ఆరోగ్య చరిత్రను స్పష్టంగా తెలపాలని సూచించారు.సకాలంలో క్లెయిమ్ అందేలా కృషి చేసిన అడ్వైజర్ యాదగిరి వేణు మాధవ్‌ను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆదిత్య బిర్లా హెల్త్ ఇన్సూరెన్స్ సీనియర్ ఏజెన్సీ మేనేజర్ శ్రీపతి రజిత,ఏజెన్సీ పార్ట్నర్ బండ విజయ్ కుమార్, హెల్త్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ యాదగిరి వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లంపల్లి గ్రామాభివృద్ధే ధ్యేయం: సర్పంచ్ రాధిక హేమచంద్ గౌడ్



## ఉపాధి హామీ పనుల పరిశీలన.. కూలీలకు మజ్జిగ పంపిణీ...

**దుగ్గొండి, నేటిధాత్రి:** మల్లంపల్లి గ్రామాభివృద్ధే తమ ధ్యేయమని సర్పంచ్ బూర రాధిక హేమచంద్ గౌడ్ పేర్కొన్నారు.దుగ్గొండి మండలంలోని మల్లంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం మొండికుంట చెరువు వద్ద జరుగుతున్న



ఉపాధి హామీ పనులను సర్పంచ్ రాధిక హేమచంద్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి దేవేందర్ కలిసి పరిశీలించారు. ఎండ తీవ్రత దృష్ట్యా కూలీలకు మజ్జిగ పంపిణీ చేశారు.గ్రామంలో ఉపాధి హామీ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ పనుల్లో పాల్గొనాలని సర్పంచ్ కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# యాదాద్రి నృసింహున్ని దర్శించుకున్న అవని శ్రీ శృంగేరి జగద్గురు శంకరాచార్య



**యాదగిరిగుట్ట, నేటిధాత్రి:** అవని శృంగేరి మఠం స్వామీజీ శ్రీ శ్రీ శ్రీ అవని శృంగేరి జగద్గురు శంకరాచార్య సోమవారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని స్వామివారి గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ ఈవో ఐఏఎస్ అధికారి భవాని శంకర్ ఘన స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు వేదపరాయణం చేశారు.స్వామీజీకి స్వామివారి మహా ప్రసాదం అందజేశారు.

# రూటు మారిన బుల్లెట్ ట్రైన్....!

## రంగారెడ్డి, వికారాబాద్ నే తల ఒత్తిడితో మారిన మార్గం....జహీరాబాద్ ప్రాంత అభివృద్ధికి తీరని అన్యాయం....నిమ్స్ ప్రాజెక్టు, పారిశ్రామిక స్మార్ట్సిటీపై తీవ్రప్రభావం...మొద్దునిద్రలో జహీరాబాద్ ప్రాంత ప్రజాప్రతినిధులు,




**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్, మే 26 : హైదరాబాద్– ముంబయికి జహీ రాబాద్ మీదుగా వెళ్లాల్సిన బుల్లెట్ ట్రైన్ ప్రజాప్రతిని ధుల, నాయకుల నిర్లక్ష్యంతో రూటు మారింది. రంగా రెడ్డి, వికారాబాద్ జిల్లాలకు చెందిన కీలక నేతలు, ప్రజా ప్రతినిధులు కేంద్రంలో చక్రం తిప్పడం మూలంగా కోకా పేట్,వికారాబాద్, కలబుర్గి మీదుగా బుల్లెట్ ట్రైన్ లైన్ వెళ్లేలా రూట్ మార్చినట్లు రైల్వే అధికారులు ప్రకటిం చారు. ఫలితంగా నిమ్జ్ ప్రాజెక్టు, పారిశ్రామిక స్మార??్టసిటీ లతో పాటు జహీరాబాద్ ప్రాంత అభివృద్ధికి తీరని అన్యాయం జరుగుతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్– నాగ్పూర్ ఇండస్ట్రియల్ కారి డార్ అభివృద్ధిలో భాగంగా సంగారెడ్డి జిల్లాలోని న్యాల్ కల్, ఝరాసంగం మండలాల పరిధిలో నిమ్జ్ ప్రాజెక్టులో ప్రపంచ స్థాయి ఇంటిగ్రేటెడ్ ఇండస్ట్రియల్ స్మార??్టసిటీ ఏర్పాటుకు ఇటీవల ప్రధాని మోదీ హైదరాబాద్ నుంచి వర్చువల్గా శంకుస్థాపన చేసిన సంగతి తెలిసిందే. 2024లో కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 12 గ్రీన్ఫీల్డ్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలు ప్రకటించగా, వాటిలో తెలం గాణకు ఒకటి కేటాయించింది. న్యాల్కల్, ఝరాసంగం మండలాల పరిధిలో నిమ్జ్ ప్రాజెక్టు కోసం మొదటి విడ తలో సేకరించిన 3245 ఎకరాల్లో ఈ స్మార్ట్సిటీని ఏర్పాటు చేస్తున్నారు. దీనికోసం రూ.2300 కోట్లతో లే వుట్ అభివృద్ధి, రహదారులు, విద్యుత్, డ్రైనేజీ, తాగునీటి సదుపాయం, పార్కులు, ఇంటర్నెట్ తదితర మౌలిక వస తుల కల్పన పనులు వేగంగా చేపడుతున్నారు. ఇప్పటికే నిమ్జ్ ప్రాజెక్టులో ప్రైవేటు రక్షణ రంగ సంస్థ వెమ్ టెక్నా లజీ, కార్ల తయారీలో పేరుగాంచిన హ్యుందాయ్ పరి శ్రమ ఏర్పాటుకు 1200 ఎకరాల భూములు ప్రభుత్వం కేటాయించింది. ప్రస్తుతం ఆయా పరిశ్రమల ఏర్పాటు పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి

## తొలుత జహీరాబాద్ నుంచి డీపీఆర్ సిద్ధం...




మొదటి విడత డీఆర్పీలో హైదరాబాద్–ముంబయి మధ్య 900 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 3 గంటల్లోనే చేరుకునేలా కేంద్రం ప్రభుత్వం బుల్లెట్ ట్రైన్ ను ప్రతిపా దించింది. దీనికోసం సంబంధిత రైల్వే అధికారులు సర్వేలు, భూ పరీక్షలు సైతం నిర్వహించారు. అప్పట్లో హైదరాబాద్, జహీరాబాద్ పట్టణంలో బుల్లెట్ ట్రైన్ ఆగేందుకు స్టేషన్ల ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఈ బుల్లెట్ ట్రైన్ లైన్తో నిమ్స్, స్మార్ట్సిటీలతో పాటు సంగా రెడ్డి, సదాశివపేట్, పటాన్చెరు ప్రాంతాలకు పారిశ్రామిక వేత్తలు, శాస్త్రవేత్తలు, ఐటీ ఉద్యోగులు తదితరులకు రాక పోకలు సాగించేందుకు ఎంతగానో ఉపయోగపడను న్నది. జహీరాబాద్ ప్రాంతంలోని నిమ్స్, స్మార్ట్ సిటీలో పరిశ్రమల ఏర్పాటుకు పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రా మిక వేత్తలు ముందుకు వస్తున్న క్రమంలో, రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలకు చెందిన ప్రజాప్రతినిధులు, కీలక నేతలు కేంద్రంలో చక్రం తిప్పి బుల్లెట్ ట్రైన్ రూట్ను మార్చివేశారు. సంబంధిత రైల్వే అధికారులు సిద్ధం చేసిన రెండో విడత డీపీఆర్లోని అలైన్మెంట్లో బుల్లెట్ ట్రైన్ రూట్ను మార్చివేశారు. ఫలితంగా నిమ్జ్ ప్రాజెక్టులో ఏర్పాటు చేయనున్న పరిశ్రమల ఏర్పాటు కార్యకలా పాలు, ఇప్పుడిప్పుడే జహీరాబాద్ ప్రాంతంలోని స్మార్ట్ సిటీలోకి రానున్న ప్రపంచస్థాయి పరిశ్రమలు, రవాణా, కనెక్టివిటీ పరంగా తీవ్ర ప్రభావం చూపనుందని స్థాని కులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జహీరా బాద్ ప్రాంత ప్రజాప్రతినిధులు, నాయకులు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి డీఆర్పీలో హైదరాబాద్, జహీరాబాద్ పట్టణం మీదగా బుల్లెట్ ట్రైన్ వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాలి...

## ఎంఐఎం కృష్ణాపూర్ గ్రామ అధ్యక్షులు మరియు గ్రామ వార్డ్ మెంబర్ మొహమ్మద్ యూనుస్ రజా



**జహీరాబాద్, నేటిదాత్రి:** ఈ పవిత్ర జంతువు చుట్టూ విద్వేషపూరిత ప్రసంగాలు, దాడులు జరుగుతున్నాయని ఆవును జాతీయ జంతువుగా ప్రకటిస్తే శాశ్వత పరిష్కారం లభిస్తుందని వెల్లడిమతం పేరుతో జరిగే రాజకీయాల వల్ల ఎవరి ప్రాణాలు పోకూడదన్న ఎంఐఎం కృష్ణాపూర్ గ్రామ అధ్యక్షులు మొహమ్మద్ యూనుస్ రజా ఆవును 'జాతీయ జంతువు'గా ప్రకటించాలని జహీరాబాద్ నియోజకవర్గ ఝరాసంగం మండల ఎంఐఎం కృష్ణాపూర్ గ్రామ అధ్యక్షులు మరియు గ్రామ వార్డ్ మెంబర్ మొహమ్మద్ యూనుస్ రజా అన్నారు. మైనారిటీ వర్గంపై జరుగుతున్న విద్వేషపూరిత ప్రసంగాలు, దాడుల వెనుక ఈ పవిత్ర జంతువు చుట్టూ అల్లుకున్న విభజన రాజకీయాలే మూలకారణమని ఆయన పేర్కొన్నారు. విద్వేష రాజకీయాలు, పెరుగుతున్న మూకదాడుల పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ, ఆవును 'జాతీయ జంతువు'గా ప్రకటించడం ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతుందని మదనీ అభిప్రాయపడ్డారు. ఆవును జాతీయ జంతువుగా ప్రకటించకుండా కేంద్ర ప్రభుత్వాన్ని ఎవరు అడ్డుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు. దేశంలోని మెజారిటీ వర్గం ఆవును పవిత్ర జంతువుగా మాత్రమే కాకుండా, తల్లిగా కూడా భావిస్తుందని తెలిపారు. ఆవు పేరుతో జరిగే రాజకీయ ఆట ఇకనైనా అంతం కావాలని ఆకాంక్షించారు. మతం పేరుతో జరిగే రాజకీయాల వల్ల ఎవరి ప్రాణాలు పోకూడదని అన్నారు. దేశంలో మత విభజన, విద్వేష రాజకీయాలకు శాశ్వత పరిష్కారం కావాలని అన్నారు.గోమాంసం విషయంలో వివిధ రాష్ట్రాలలో వివిధ చట్టాలు ఉన్నాయని గుర్తు చేశారు. మతవిద్వేషంతో కూడిన దాడులు భక్తి అనబడదని, రాజకీయ కుతంత్రాలు అన్నారు. గోవును జాతీయ జంతువుగా ప్రకటిస్తే మత విద్వేష సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఇందు కోసం అన్ని రాష్ట్రాల్లో ఒకే విధమైన చట్టం ఉండాలని అన్నారు.

# బాల్య వివాహాలను నిర్మూలిద్దాం



## కౌన్సిలర్ అరుణ్ రావు

**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని సి ఆర్ నగర్ బాంబుల గడ్డ అంగన్వాడి సెంటర్ లో బాల్యవివాహాల అవగాహన కార్యక్రమాన్ని సూపర్వైజర్ రజిత ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సి ఆర్ నగర్ 3వార్డు వార్డు కౌన్సిలర్ అరుణ్ రావు హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు సమాజానికి ఒక పెద్ద శాపం. వీటిని పూర్తిగా నిర్మూలించడానికి ప్రజల్లో, ముఖ్యంగా యువతలో అవగాహన తీసుకురావడానికి అధికారులు, స్వచ్ఛంద సంస్థలు ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాయి. భారతదేశంలో వివాహం చేసుకోవడానికి అమ్మాయికి కచ్చితంగా 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండి ఉండాలి. బాల్య వివాహాల నిషేధ చట్టం ప్రకారం, చిన్న వయసులో వివాహం చేయడం, చేయించడం చట్టరీత్యా నేరం.శిక్షలు బాల్య వివాహాలు జరిపించినా, ప్రోత్సహించినా తల్లిదండ్రులతో పాటు, వివాహంలో పాల్గొనే పురోహితులకు జైలు శిక్ష, జరిమానా పడే అవకాశం ఉంది. బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలుఆరోగ్య సమస్యలు చిన్న వయసులో గర్భం దాల్చడం వల్ల తల్లీ, బిడ్డల ప్రాణాలకు ప్రమాదం వాటిల్లుతుంది. పోషకాహార లోపం, రక్తహీనత వంటి సమస్యలు వస్తాయి.విద్యకు దూరం బాలికల చదువు మధ్యలోనే ఆగిపోతుంది. వారి బంగారు భవిష్యత్తు, ఉన్నత లక్ష్యాలు దెబ్బతింటాయి.మానసిక క్షోభ చిన్న వయసులోనే వివాహం మ అత్తారింటి బాధ్యతలు మోయలేక బాలికలు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతారు సహాయం కోసం మీ పరిసర ప్రాంతాలలో ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే, వెంటనే మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులకు లేదా పోలీసులకు సమాచారం అందించాలి.టోల్-ఫ్రీ నంబర్లు బాల్య వివాహాలను అరికట్టడానికి 1098 181 100 (చైల్డ్ లైన్) లేదా 112 కు ఉచితంగా కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. ఈ అవగాహన సదస్సులో అంగన్వాడి టీచర్స్ మహిళా సంఘం సభ్యులు.అవగాహన సదస్సుల ద్వారా గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీలు, మహిళా సంఘాలను భాగస్వామ్యం చేసి బాల్య వివాహ రహిత సమాజం కోసం ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ శోభ సుజాత ఆశ వర్కర్ అరుణ ఆయమ్మ సుభద్ర గర్భిణీ స్త్రీలు బాలింతలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# బండలు పగులుతున్నయ్.. రైతు గుండెలు మండుతున్నయ్

## ప్రభుత్వానికి చేరాల్సిన కోట్లాది రూపాయల ఆదాయం అక్రమ క్వారీ నిర్వాహకుల జేబుల్లోకి వెళుతున్నాయి

**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ : ఝరాసంగం/ప్రభుత్వానికి చేరాల్సిన కోట్లాది రూపాయల ఆదాయం అక్రమ క్వారీ నిర్వాహకుల జేబుల్లోకి వెళుతున్నాయి. క్వారీ చేసుకునేందుకు మైనింగ్, రెవెన్యూ అధికారులు ఇచ్చిన అనుమతి విస్తీర్ణం చాలా తక్కువ మేరకు ఉంటుంది. దానికి మూడు, నాలుగు రెట్ల మేరకు కొండలను పేల్చుతున్నారు. కొండ ఎత్తు మూడు నుంచి నాలుగు వందల మీటర్లు ఉంటే దాని కింద సుమారు రెండు నుంచి మూడు వందల మీటర్ల లోతు వరకు తొలిచేస్తున్నారు. ఎకరాల్లో విస్తరించి ఉన్న కొండలను రాళ్లుగా మార్చి కోట్లు కూడబెట్టుకొంటున్నారు.మైనింగ్ అధికారులు క్వారీల వైపు సీరియస్ గా చూసినా దాఖలాలు కనిపించడం లేదు. దీంతో కంకర క్వారీల నిర్వాహకులు యథేచ్ఛగా నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు. చాలాచోట్ల అనుమతులు లేని చోట, అసైన్డ్? భూముల్లో క్వారీలు నిర్వహిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భారీ ఎత్తున కంకర కోసం తవ్విన గుంతలను అలాగే వదిలేయడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. యంత్రాలతో పంట పొలాలపై దుమ్ము పడటం, పేలుళ్ల శబ్దంతో ఇళ్లకు బీటలు వారుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు.సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా మొత్తం 66 కంకర క్వారీలు 276.51 ఎకరాల ప్రభుత్వ భూమి, 36.52 ఎకరాల పట్టా భూమిలో విస్తరించినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. జహీరాబాద్ నియోజకవర్గం లోని ఝరాసంగం, న్యాల్ కాల్, కోహిర్, మొగుడంపల్లి మండలాల్లో ఎక్కువ క్వారీలు ఉన్నాయి. అనుమతించిన స్థలం పక్కన ఉన్న భూములు కొనుగోలు చేసి వాటిలోనూ తవ్వకాలు చేస్తూ నిబంధనలు ఉల్లంఘిస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు చర్యలు తీసుకోకుండా స్థానిక రాజకీయ నేతలు ఒత్తిడి తీసుకొస్తున్నట్లు అక్కడి పరిస్థితులు స్పష్టం చేస్తున్నాయి.






**గ్రామాల వారీగా ఇలా...** ఝరాసంగం మండలంలోని కుప్పా నగర్, ఈదులపల్లి, మరియు న్యాల్కల్ మండలంలోని మల్గి, న్యాల్కల్ మిర్జాపూర్, రాళ్లకత్వలో 20 క్వారీలు ఉన్నాయి. వీటివల్ల అనేక రకాల ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికుల ఆందోళనలు జరుగుతూనే ఉంటాయి.కొత్తవి ఏర్పాటు చేయొద్దు..అంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలం లకుడారం, కంది మండలం ఎర్దనూరులో అసైన్డ్ భూమిల్లోనూ తవ్వకాలు జరుగుతున్నాయని స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఆయా మండలాల,తదితర గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. న్యాల్ కల్ మండలంలోని మల్గి మామిడిగి శివారు నుంచి నిబంధనలకు విరుద్ధంగా కర్ణాటక, మహారాష్ట్రకు భారీగా కంకర తరలిపోతుంది.పలుమార్లు స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. అధికారుల తీరుపై రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక ఝరాసంగం మండలం కుప్పనగర్ గ్రామ శివారు, ఈద్దులపల్లిలో సైతం కంకర క్వారీలు విచ్చలవిడిగా నడుస్తున్నాయి. పంటలు దెబ్బ తింటున్నాయని రైతులు అభ్యంతరాలను నిర్వాహకులు, అధికారులు లెక్క చేయడం లేదు. ఈ ప్రాంతంలో భారీ లారీల్లో కంకర తరలింపు వల్ల రహదారులన్నీ గుంతల మయంగా మారి ఛిద్రమవుతోంది.

**క్రషర్ల కాలుష్యంతో లకుడారం ఆగమాగం..** జహీరాబాద్ నియోజకవర్గం లో క్రషర్లు అంటే ప్రధానంగా అందరి చూపు న్యాల్కల్ ఝరాసంగం వైపు మల్లుతోంది. హైదరాబాద్ కర్ణాటక రాష్ట్ర బీదర్ మహానగరానికి కూతవేటు దూరంలో ఉండడంతో పాటు ప్రభుత్వ భూములు అందుబాటులో ఉండడంతో పెద్ద ఎత్తున క్రషర్లు వెలుస్తున్నాయి. క్రషర్ల యాజమాన్యాలు నిబంధనలను గాలికి వదిలేసి కనీస ప్రమాణాలు పాటించకుండా నడిపిస్తుండడంతో కాలుష్యానికి అడ్డాగా మారింది. ఇప్పటికే ఉన్న క్రషర్ల కాలుష్యంతో గ్రామస్తులు గగ్గోలు పెడుతుంటే అనుమతులు పొందిన యాజమాన్యాలు తీసుకున్న అనుమతులకు భిన్నంగా ఎక్కువ క్రషర్ మిషన్లను నడుపుతున్నారన్న ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. దానికి తోడు అధికారులు మాత్రం రోజుకొక్క కొత్త క్రషర్ క్వారీలకు అనుమతులు ఇస్తూ ప్రజల రక్షణను గాలికొదిలేస్తున్నారన వాదనలు వినిపిస్తున్నాయి.క్వారీల్లో అనుమతులకు విరుద్ధంగా చేస్తున్న బ్లాస్టింగ్లతో పెద్ద ఎత్తున శబ్ద కాలుష్యం వాయు కాలుష్యంతో పాటు గ్రామంలో ఇళ్లకు బీటలు ఏర్పడుతున్నాయని గ్రామస్తులు గగ్గోలు పెడుతున్నారు. ఇప్పటికే పంటలు పండక వ్యవసాయం కుంటుపడిందని వాపోతున్నారు. పశుపక్ష్యాదులకు సైతం గడ్డి దొరకక పక్క గ్రామాల వైపు వెళ్లాల్సి వస్తుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. దానికి తోడు క్రషర్ దుమ్ముతో తీవ్ర అనారోగ్య పరిస్థితులు నెలకొన్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ప్రజలంతా ఆస్తమా, దగ్గు, ఎలర్జీల వంటి రోగాలతో నిత్య సహవాసం చేస్తున్నామని వాపోతున్నారు.

**చిన్న రోడ్డు.. హెవీ లోడ్..** గ్రామంలోని రోడ్డు 24 గంటలు దుమ్ము ధూళితో నిండి ఉండటంతో ప్రయాణం చేయాలంటేనే గ్రామస్తులు ఆందోళనకు గురవుతున్నారు. కాసుల కక్కుర్తితో క్రషర్ల యాజమాన్యాలు పరిమితికి మించి హెవీ లోడ్ తో వాహనాలను నడపడంతో రోడ్లు పాడవడంతో పాటు, అతివేగం అజాగ్రతతో నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు, ఆటోల్లో ప్రయాణిస్తున్నప్పుడు రోడ్డు కనిపించక తరచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. క్రషర్? లారీలన్ని బడా బాబులవి కావడంతో హెవీ లోడ్, అతివేగాన్ని నియంత్రించాల్సిన రవాణా శాఖ అధికారులు మిన్నకుండి పోతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.



**తగ్గిపోతున్న భూగర్భ జలాలు..** క్రషర్ క్వారీల్లో మైనింగ్ పూర్తి అయ్యాక గుంతలను క్రషర్ యజమాన్యాలే పూడ్చి వేయాలి. అయితే ఈ నిబంధనను సదరు యాజమాన్యాలు గాలికి వదిలేసి క్వారీలను అలాగే వదిలేస్తున్నారు. దీంతో వర్షాకాలంలో చెరువులోకి చేరాల్సిన నీరంతా క్వారీల్లో నిండుతుంది. దీంతో ఆయా గ్రామలలో వ్యవసాయం కుంటు పడటంతో పాటు భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్వారీ ల యాజమాన్యాలకు మైనింగ్ చేసి డబ్బు దండుకోవడంలో ఉన్న శ్రద్ధ మైనింగ్ పూర్తయ్యాక వారిని పూడ్చడంలో లేదంటున్నారు. వెంటనే సంబంధిత అధికారులు కలగజేసుకొని మైనింగ్ పూర్తయిన క్వారీలను పూడ్చివేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

**మల్గి-బైపాస్ రహదారి దుస్థితి: ప్రయాణికులు భయాందోళనల్లో......** న్యాల్కల్ మండలంలోని మల్గి గ్రామం నుండి బైపాస్కు వెళ్లే రహదారి అధ్వాన్నంగా మారడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డుపై గుంతలు, రాళ్లు ఎక్కువగా ఉండటంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాద భయంతో ప్రయాణిస్తున్నారు. రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు ప్రతిరోజూ ఈ మార్గాన్నే వినియోగిస్తున్నప్పటికీ రహదారి దుస్థితిపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్కూటీపై ప్రయాణిస్తున్న దంపతులు కూడా జాగ్రత్తగా వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారులు వెంటనే స్పందించి రహదారి మరమ్మతులు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

**ప్రజల ప్రాణాలతో మాకేం పని..** క్రషర్లతో నిత్యం నరకయాతన అనుభవిస్తున్న లకుడారం గ్రామస్తులు కొత్త క్రషర్లకు అనుమతులు నిలిపివేయాలని అధికారులను వేడుకుంటున్నారు. అయితే ప్రజల భద్రత మాకేం పని అన్న రీతిలో రోజుకొక కొత్త క్రషర్ కి అనుమతులు ఇస్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు.ఆయా గ్రామలలో పెద్ద చెరువు కింద కనీస నిబంధనలను పక్కనపెట్టి క్వారీని కేటాయించారని గ్రామస్తులు అగ్రహిస్తున్నారు. మైనింగ్, పొల్యూషన్, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి పూర్తి వివరాలు అందజేయాలని సాక్షాత్తు కలెక్టర్ ఆదేశించినా ఇప్పటివరకు సర్వే రిపోర్ట్ ను అందజేయలేదని గ్రామస్తులు మండిపడుతున్నారు. సర్వే రిపోర్ట్ అందే వరకు క్వారీ పనులను నిలిపివేయాలని కలెక్టర్ ఆదేశాలను ధిక్కరించి క్వారీ పనులు కొనసాగిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ క్వారీతో పెద్ద చెరువుకు ప్రమాదం ఏర్పడితే ఎడారిగా మారుతుందని ఆందోళన చెందుతున్నారు. క్వారీ అనుమతి రద్దు చేయాలని కోరుతూ గ్రామస్తులు రోజులుగా వరుసగా దీక్షలు చేస్తూ నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్న అధికారులు పట్టించుకోవట్లేదని గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇదే రీతిలో గతంలో కొన్ని మండలంలో సైతం క్వారీలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించి రైతులు రోడ్డుపై బైఠాయించారు. అయితే క్రషర్లు రాజకీయ పలుకుబడి కలిగిన నేతలవి కావడంతో ప్రజలు ఎన్ని ఆందోళనలు చేసిన అధికారులు కనీసం పట్టించుకోవట్లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# పోస్ట్-మెట్రిక్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్సమెంట్ గడువు పొడగింపు



**భూపాలపల్లి, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కళాశాలలో చదువుచున్న యస్.సి/యస్.టి/బి.సి/ఇ.బి.సి/ వికలాంగ/మైనారిట,ఫ్రెష్ రెన్యువల్ విద్యార్థిని విద్యార్థులు పోస్ట్-మెట్రిక్ స్కాలర్షిప్ నమోదు ఏప్రిల్ మొదటి వారంలో తలెత్తిన సాంకేతిక లోపం ద్వారా నమెదు చేసుకోలేని అర్హత గల విద్యార్థిని విద్యార్థులలకు మరొక అవకాశం గడువు తేదీ పొడగించబడినది అర్హులైన విద్యార్థిని విద్యార్థులు ఫీజు రీయింబర్సమెంట్ కొరకు http://telanganaepass.egg.gov.in ఈనెల 31 వరకు దరఖాస్తు చేసుకొనుటకు గడువు తేదీ పొడగించబడినది అని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి ఇ ఇందిరా పత్రిక ప్రకటన ద్వారా తెలియజేసినారు.

# దళిత మహిళను వేధించిన ముస్లిం యువకున్ని ఎన్కౌంటర్ చెయ్యాలి.



**కల్వకుర్తి, నేటిధాత్రి:** నాగర్ కర్నూల్ జిల్లా తోటపల్లి గ్రామానికి చెందిన ఒక దళిత మహిలను ప్రేమ పేరుతో బెదిరించి,శారీరకంగా వాడుకొని, భౌతిక దాడులు చేస్తూ ఉన్మాది గా మారిన ఒక ముస్లిం యువకిని చేతిలో మోసపోయిన దళిత అమ్మాయి ని ఎస్. సి.రిజర్వేషన్ పరిరక్షణ సమితి సభ్యులు తోటపల్లి గ్రామం లో బాధిత మహిళ ఇంటికెళ్లి పరామర్శించడం జరిగింది.బాధిత మహిళ చెప్పిన విషయాన్నీ బట్టి మొదటి నుండి కూడా కేసు ను నీరు కార్చే ప్రయత్నం చేస్తున్నారు. తను చెప్పిన ప్రకారం కేసు బుక్ చెయ్యకుండా పోలీస్ వాళ్ళు, వాళ్లకు తోసింది రాసుకొని నిందితుణ్ణి కాపాడే ప్రయత్నం చేస్తున్నారని, ఎస్. సి.రిజర్వేషన్ పరిరక్షణ సమితి సభ్యులతో బాధిత మహిళా వాపోయింది. కాబట్టి ఇప్పటికైనా బాధిత మహిళా ఇచ్చిన స్టేట్మెంట్ ప్రకారం కేసు కట్టి, కఠినమైన చట్టాలను జోడించి ఎప్పటికి బెయిల్ రాకుండా చూడాలని రాజ రిజర్వేషన్ పరిరక్షణ సమితి ప్రధాన కార్యదర్శి ఉప్పుల నర్సింహా పోలీస్ శాఖ ను కోరడం జరిగింది. అలాగే కాంగ్రెస్ పార్టీ కి చెందిన చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి క్యాంప్రమైస్ కావాలని బాధిత మహిళా కుటుంబం పై ఒత్తిడి తెచ్చారని బాధిత మహిళా వివరించింది.బాధిత మహిళా భయం, భయం గా గడుపుతుంది. ఆమె కు, ఆమె కుటుంబానికి ప్రాణ హాని ఉంది కాబట్టి, బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలని, దళిత సంఘాలు, నాగర్ కర్నూల్ ఎంపీ , కల్వకుర్తి ఎం. ఎల్. ఎ.బాధిత కుటుంబం ను కలిసి వారికి మనోధైర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో రాజశ్రూ కల్వకుర్తి ఇంచార్జి బోయినపల్లి కృష్ణ, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కాకి వినోద్, జిల్లా నాయకులు దుబ్బ మహేష్, అంతటి పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# పైడిపెల్లి తాళ్లల్లో చెలరేగిన మంటలు



## అప్రమత్తమైన అగ్నిమాపక సిబ్బంది

**పరకాల, నేటిధాత్రి:** పరకాల పరిసర ప్రాంతంలోని పైడిపెల్లి తాళ్లలో మంగళవారం భారీ మంటలు చెలరేగాయి.ఎండ తీవ్రత,పొడి గాలుల కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగి వేగంగా వ్యాపించడంతో తాళ్ల ప్రాంతమంతా దట్టమైన పొగలు కమ్ముకున్నాయి.మంటలు ఎగిసిపడుతూ పెద్దఎత్తున వ్యాపించడంతో సమీప ప్రాంత ప్రజలు భయాందోళనకు గురయ్యారు.తాళ్లలో ఉన్న ఎండిన పొదలు,చెట్లు,ఆకులు మంటలకు ఆహుతవుతూ ఉండటంతో అగ్ని మరింత వేగంగా వ్యాపించినట్లు స్థానికులు తెలిపారు.సమాచారం అందుకున్న వెంటనే



అగ్నిమాపక శాఖ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు.అగ్నిమాపక యంత్రాల సహాయంతో మంటలను అదుపు చేసేందుకు సిబ్బంది తీవ్రంగా శ్రమించారు.అరగంట పాటు సాగిన ప్రయత్నాల అనంతరం మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.మంటలు మరింత విస్తరించి సమీప వ్యవసాయ భూములు,చెట్లకు వ్యాపించే అవకాశముండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు.అగ్నిమాపక సిబ్బంది సమయానికి స్పందించడంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు పేర్కొన్నారు.ఘటనలో తాళ్ల ప్రాంతంలో ఉన్న పలు చెట్లు,కర్రలు,చెట్ల పొదలు కాలిపోయినట్లు సమాచారం.వేసవి కాలంలో ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# ఈదురు గాలులతో కురిసిన భారీ వర్షానికి నష్టపోయిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలి

## ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం..



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ నియోజకవర్గంలోని ఝరాసంఘం,మొగుడంపల్లి మండలాల్లో నిన్న కురిసిన ఈదురు గాలులతో కూడిన వర్షానికి చెట్లు,విద్యుత్ స్థంబాలు కూలి బారి నష్టం జరగడం జరిగింది, ఈ బారి వర్షాలకు మామిడి,ఇతర పంటలు,మరియు ఇండ్లకు బారి నష్టం జరగడం జరిగింది,ఈ వర్షాలకు రైతులు,సామాన్య నిరుపేద కుటుంబాలు భారీగా నష్టపోవడం జరిగింది ప్రభుత్వం వెంటనే నష్టపోయిన రైతులను, కుటుంబాలను గుర్తించి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్,యస్.గోపాల్ లు ఉన్నారు

# నిషేధిత పత్తి విత్తనాలు విక్రయిస్తే కఠినచర్యలు తప్పవు

## మండల వ్యవసాయ అధికారి ప్రియదర్శిని



**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట మండల రైతు వేదికలో ఖరీఫ్ సీజన్ సన్నా హకాలపై మండల వ్యవసా య అధికారి మార్క ప్రియ దర్శిని ఆధ్వర్యంలో విత్తనా లు, ఎరువులు మరియు పురుగుమందుల డీలర్లతో సమావేశం ఏర్పాటుచేశారు ఈ సందర్భంగా డీలర్లు హెచ్. టి. పత్తి విత్తనాల విక్రయాన్ని పూర్తిగా నివారించాలని, ప్రభు త్వం అనుమతించిన నాణ్య మైన పత్తి విత్తనాలను మాత్ర మే విక్రయించాలని అన్నారువిత్తనాలు, ఎరువులను ప్రభు త్వం నిర్ణయించిన ధరల కంటే అధిక ధరలకు విక్రయించరా దని స్పష్టంగా ఆదేశించబ డింది. అన్ని డీలర్లు తమ వద్ద రిజిస్టర్లు, బిల్ బుక్స్ సక్రమం గా నిర్వహించడంతో పాటు లైసెన్సులను స్పష్టంగా కనిపిం చే ప్రదేశంలో ప్రదర్శించాలని, స్టాక్ బోర్డులను ఎప్పటికప్పు డు సవరించి, విత్తనాలకు సంబంధించిన సోర్స్ సర్టిఫి కెట్లు తప్పనిసరిగా నిర్వహిం చాలని ఆదేశించారు.యూరియా విక్రయాలను పూర్తిగా ఫర్టిలైజర్ యాప్ ద్వారా మాత్రమే అలాగే గడువు ముగిసిన లేదా నా ణ్యతలేని పురుగు మందుల ను ఎట్టి పరిస్థితుల్లోనూ ని బంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

# పంచాయతీ కార్యదర్శుల బదిలీల్లో అధికారుల ఇష్ట రాజ్యం!

## కోరుకున్న పంచాయతీ రాలేదని కార్యదర్శుల ఆవేదన...జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని న్యాయం చేయాలని వేడుకలు!!!



**జహీరాబాద్, నేటిధాత్రి:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉద్యోగుల బదిలీలల్లో సంగారెడ్డి జిల్లా పంచాయతీ కార్యదర్శుల బదిలీలలో జిల్లా అధికారుల ఇష్టరాజ్యం నడిపించారని పంచాయతీ కార్యదర్శులు ఆవేదన చెందుతున్నారు. గత రెండు సంవత్సరాల క్రితం జరిగిన పంచాయతీ కార్యదర్శుల బదిలీలలో అప్పటి జిల్లా కలెక్టర్ మరియు అడిషనల్ జిల్లా కలెక్టర్ గారు న్యాయబద్ధంగా అందరికీ సమన్యాయం చేసి అందరి మన్ననలు పొందారు. ఇప్పుడున్న జిల్లా అధికారులు దానికి భిన్నంగా వ్యవహరించి నిన్నటి రోజు జరిగిన పంచాయతీ కార్యదర్శుల బదిలీలలో ఇష్టానుసారంగా నిర్వహించారని పంచాయతీ కార్యదర్శులు వాపోతున్నారు. ఆఫీస్ బేవరేజ్ నియామకం కింద కనీసం సభ్యత్వం లేని పంచాయతీ కార్యదర్శులను గత నాలుగు సంవత్సరాల నుండి ఒకే గ్రామంలో పని చేస్తున్న పంచాయతీ కార్యదర్శులను మళ్లీ అదే గ్రామపంచాయతీ ఇవ్వడం విడ్డూరంగా ఉంది. హార్ట్ బైపాస్ సర్జరీ కచ్చితంగా ఉండాలని నిబంధన ఉన్నప్పటికీ అవేవీ చూడకుండా ఎటువంటి పత్రాలు సమర్పించకుండానే కొందరు పంచాయతీ కార్యదర్శులు తాను కోరుకున్న పంచాయతీలను కైవసం చేసుకోవడం అధికారుల తప్పిదాలే అని ముమ్మాటికి తెలియజేస్తున్నారు. గత రెండు సంవత్సరాల క్రితం జరిగిన బదిలీలలో అదే మండలంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు అదే మండలంలో పక్క గ్రామం కావాలని కోరుకుంటే నిబంధనల ప్రకారం ఇవ్వకూడదని అప్పటి జిల్లా కలెక్టర్ గారు తెలియజేయడం జరిగింది. కానీ ఇప్పుడు ఇవేవీ ఆ అధికారులకు పట్టనట్టుగా వ్యవహరించి పంచాయతీ కార్యదర్శులను వారి సొంత మండలం ఇవ్వడం మరి దారుణమని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.చాలా మంది పంచాయతీ కార్యదర్శులు వారి వారి పరిచయాలను ఉపయోగించి అధికారులతో కుమ్మకై కోరుకున్న పంచాయతీ తీసుకొని మిగతా వారికీ అన్యాయం చేయడం సరికాదని హెచ్చరించడం జరిగింది.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చొరువా తీసుకోని రీ కౌన్సిలింగ్ నిర్వహించి అందరికి సమన్యాయం జరిగేలా చేయాలని పంచాయతీ కార్యదర్శులు వేడుకుంటున్నారు..

# కాంగ్రెస్ పార్టీ ని బలోపేతంగా చేయాలి



## కరీంనగర్ పార్లమెంటు ఇంచార్జ్ కూన శ్రీశైలం గౌడ్

**సిరిసిల్ల, నేటిధాత్రి:** రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది..ముఖ్యఅతిథిగా పాల్గొన్న కరీంనగర్ పార్లమెంటు ఇంచార్జ్ కూన శ్రీశైలం గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి, మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్..ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం కాంగ్రెస్ ని బలోపేతం చెయ్యాడమని అన్నారు.ఏ ఐ సి సి ఇచ్చిన పిలుపు ప్రకారం మన పార్టిని బలోపేతం చేయుటకు కమిటీలు వార్డ్ కమిటీ లు వేయుట జరిగిందని అన్నారు.దేశం లో బిజెపి పార్టి వైపాళ్యలను ప్రజలకు తెలియచేసే విధంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళ్తుందని అన్నారు.నిరుపేద కూలీలకు ఉపాది పని కల్పించింది ఇందిరా గాంధీ, ఉపాది పథకం కాంగ్రెస్ పార్టి తీసుకు వచ్చిందేనని అన్నారు.కునా శ్రీశైలం ఆధ్వర్యంలో ఇట్టి కార్యక్రమం ముందుకు వెళ్లేందుకు అందరం కృషి చేద్దామని, మన పార్టీ బలోపేతం అవ్వటం వలన మన అందరికి ఉపయోగం అవుతుందని అన్నారు.రాబోవు రోజుల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మీద వచ్చి అపవాదులను తిప్పికొట్టాలని, బి ఆర్ ఎస్ వాళ్ళు మన ప్రభుత్వం మీద అనేక అబద్దాలు చెప్పుతున్నారు అట్టి వాటిని మనం తిప్పి కొట్టాలని అన్నారు.మన ప్రభుత్వం వచ్చాక కోటి చీరల ఆర్డర్ ఇచ్చి, మహిళలకు ఇచ్చామని, మళ్ళీ ఇప్పుడు చీరలకు ఆర్డర్ ఇవ్వటం జరిగిందనీ అన్నారు.కేటీఆర్ మన ప్రభుత్వం మీద అబద్దాలు మాట్లాడుతున్నారని అన్నారు. మనం అమలు చేసిన 200 యూనిట్ల కరెంట్ మనల్ని చూసి తమిళనాడు మొదటి సంతకం చేసినారనీ అన్నారు.తెలంగాణ కేంద్రానికి కుల గనన జరిపి రోల్ మోడల్ గా ఏర్పడ్డదనీ అన్నారు. సన్న బియ్యం ఒక మన రాష్ట్రములోనే ఇస్తుంది ఎక్కడ ఇవ్వటం లేదనీ అన్నారు.ఇందిరమ్మ ఆత్మీయ జీవిత బీమా పథకం 5లక్షల బీమా జూన్ 2 న తీసుకు వస్తున్నామనీ ఇది దేశంలోనే రోల్ మోడల్ గా ఏర్పడ్డదనీ అన్నారు. గత ప్రభుత్వం లో వున్నా స్కీమ్ లను ఒక్కటి కూడా తీసివేయకుండా ముందుకు వెళ్తు కొత్త పథకాలను ప్రవేశ పెడుతుందనీ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మన ప్రభుత్వం పక్షాన ప్రజలు మన వైపు వున్నారు అందుకే అన్ని ఎన్నికల్లో మనమే గెలిచామని అన్నారు..



# నేటిధాత్రి 9 NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు
ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం




పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం" " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాము.



"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

మీ
**కట్టా రాఘవేందర్ రావ్**
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

## సంప్రదించవలసిన చిరునామా..

**Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03**
**Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034**




మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

22ND ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
2004-2026

"నేటిధాత్రి" 22వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా, ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్లు" దాటుకొని ముందుకు సాగుతూ, తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని, తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ
పత్రికా ప్రయాణం సాగిస్తూ "22 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.
"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన, అందిస్తున్న సహాయ, సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....

22th ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999



## మైండ్ డైట్‌తో జీవనశైలి వ్యాధులకు చెక్

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
ఆధునిక జీవనశైలితో వ్యాధుల ముప్పు పెరిగిపోతుండటంతో పెద్దసంఖ్యలో ప్రజలు తమ ఆరోగ్య అలవాట్లను (Health Tips) మార్చుకుంటూ కఠిన ఆహార నియమాలు, డైట్ ప్లాన్‌లను అనుసరిస్తున్నారు. కీటో నుంచి డ్యాష్, మైండ్, మెడిటేర్రేనియన్ వంటి ఎన్నో డైట్ ప్లాన్లు అందుబాటులో ఉన్నాయి. ఒక్కొక్కరి ఫిట్‌నెస్ లక్ష్యాలు, ఆరోగ్యపరమైన అంశాల ఆధారంగా ఒక్కో డైట్ ప్లాన్ అనుసరించాల్సి ఉంటుంది. ప్రతి డైట్ ప్లాన్‌కూ ప్రయోజనాలతో పాటు ప్రతికూలతలూ ఉండటంతో పలువరు తరచూ తమ డైట్ ప్లాన్‌లను మార్చుతుంటారు.
ఇక హృద్రోగం నుంచి మధుమేహం, అధిక రక్తపోటు వరకూ పలు వ్యాధులను నివారించడంతో పాటు నియంత్రించే శక్తి కలిగిన డైట్‌గా మైండ్ డైట్ ప్రాచుర్యం పొందుతోంది. మెడిటెర్రేనియన్, డ్యాష్ డైట్లను మేళవిస్తూ కొన్ని మార్పులతో మైండ్ డైట్ ముందుకొచ్చింది. ఈ డైట్ ప్లాన్ ప్రధానంగా మొక్కల ఆధారిత ఆహారంతో డిజైన్ చేయబడింది. ఈ డైట్‌లో జంతు సంబంధ ఆహారాన్ని పరిమితం చేయడం, సంతృప్త కొవ్వులు, అదనపు చక్కెరలతో కూడిన ఆహారానికి దూరంగా ఉండాలి. ఇక మైండ్ డైట్ ప్రధానంగా బరువు తగ్గడంపై కాకుండా గుండె ఆరోగ్యం, మధుమేహం, మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంపై ఫోకస్ చేస్తుంది. నిర్ధిష్ట క్యాన్సర్ల నివారణకు మైండ్ డైట్ ఉపకరిస్తుందని నిపుణులు చెబుతున్నారు. మైండ్ డైట్‌లో మనం తీసుకునే ఆహారం మితంగా ఉండటంపై ఫోకస్ పెట్టాల్సి ఉంటుంది. మైండ్ డైట్‌ను అనుసరించడంతో శరీరంలో వాపు ప్రక్రియను నివారించవచ్చు. ఫైబర్, కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు, విటమిన్లు, మినరల్స్, పైటో కెమికల్స్, ఆరోగ్యకర కొవ్వులతో కూడిన ప్లాంట్ బేస్డ్ ఆహారంతో హృద్రోగాల ముప్పు తగ్గుతుంది. కొలెస్ట్రాల్ కూడా తగ్గడంతో పాటు మధుమేహం, ఊబకాయం, రక్తపోటు వంటి సమస్యలు అదుపులోకి వస్తాయి.

## అరటి ఆకుల్లో భోజనం చేస్తే శరీరానికి ఎంత మేలంటే..!

**న్యూఢిల్లీ ,నేటిధాత్రి:**
అరటి ఆకుల్లో భోజనం చేయడం భారతీయుల్లో అనాదిగా వస్తున్న సంప్రదాయం. ఆధునిక బిజీ లైఫ్‌లో అరిటాకు భోజనాలు అరుదైనా ఇప్పటికీ పల్లెల్లో, పండుగలు, శుభకార్యాల్లో అరటి ఆకుల్లో భోజనం వడ్డించడం చూస్తుంటాం. అరటి ఆకును ప్లేట్‌లా ఉపయోగిస్తూ ఆహార పదార్ధాలను వడ్డించడం దక్షిణాసియా దేశాల్లోనూ సంప్రదాయంగా వస్తోంది. అరటి ఆకులు సహజసిద్ధమైనవే కాకుండా బయోడీగ్రేడబుల్, విస్తృతంగా అందుబాటులో ఉండటం, పర్యావరణహితమైనవి కావడంతో వీటి వాడకం మేలైనదని నిపుణులు చెబుతున్నారు.
అంతేకాకుండా అరటి ఆకులు వాటర్ ప్రూఫ్ కావడంతో వీటిలో భోజనం చేయడం సౌకర్యవంతంగా ఉంటుంది. అరటి ఆకులో భోజనం చేయడం వంటకాల రుచిని, ఫ్లేవర్‌ను పెంచుతుంది. ఇక అరటి ఆకుల్లో భోజనం చేయడం ద్వారా ప్రయోజనాలను పరిశీలిస్తే అరటి ఆకులు సహజమైన డిస్‌ఇన్ఫెక్టెంట్‌గా చెబుతారు. ఇవి ఆహారంలో ఉన్న హానికారక బ్యాక్టీరియా నశించేలా చేస్తాయి.
అరటి ఆకుల్లో పాలీపెనాల్స్, విటమిన్ ఏ, విటమిన్ సీ వంటి అత్యవసర పోషకాలు శరీరానికి మేలు చేస్తాయి. అరటి ఆకుపై భోజనం వడ్డించగానే



ఆకులోఉండే ఈ పోషకాల్లో కొన్ని ఆహారంలోకి చేరతాయి. కొన్ని సింథటిక్ ప్లేట్లతో పోలిస్తే అరటి ఆకులు ఎలాంటి టాక్సిన్స్‌ను, హానికారక కెమికల్స్‌ను ఆహారంలోకి విడుదల చేయవు. అరటి ఆకుల్లో భోజనం చేయడం ద్వారా జీర్ణక్రియ సజావుగా సాగుతుంది. అరటి ఆకుల్లో ఉండే పాలీపెనాల్స్ డైజెస్టివ్ ఎంజైమ్స్‌ను ప్రేరేపించడం ద్వారా జీర్ణక్రియను మెరుగుపరిచి పోషకాలను మెరుగ్గా గ్రహించేలా చేస్తాయి.

## పచ్చికొబ్బరి చేసేమేలు తెలుసా..?



పచ్చి కొబ్బరి..! కొంతమంది ఈ పచ్చికొబ్బరిని చాలా ఇష్టంగా తింటారు. అల్పాహారాల్లో వేసుకునే చట్నీగా, తీపి వంటకంగా పచ్చికొబ్బరిని వినియోగిస్తుంటారు. అయితే, కొంతమంది మాత్రం దగ్గు వస్తుందని, బరువు పెరుగుతామని భయంతో ఈ పచ్చి కొబ్బరిని దూరం పెడుతారు. కానీ, నిపుణులు మాత్రం పచ్చి కొబ్బరితో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయని చెబుతున్నారు. పచ్చి కొబ్బరిని తరచూ తగిన మోతాదులో తీసుకుంటే చాలా అనారోగ్య సమస్యలు దూరమవుతాయంటున్నారు. పచ్చి కొబ్బరి యాంటీ బయోటిక్ గా పని చేస్తుందని, శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో, చర్మ, జుట్టు సమస్యలను తగ్గించడంలో తోడ్పడుతుందని సూచిస్తున్నారు. మరి పచ్చి కొబ్బరితో ఉండే ఆ లాభాలేమిటో ఒకసారి తెలుసుకుందామా..?
రోగ నిరోధక శక్తి
పచ్చి కొబ్బరిని వీలైనప్పుడల్లా తింటూ ఉంటే శరీంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దాంతో శరీరం వైరస్, బ్యాక్టీరియాలతో సమర్థంగా పోరాడుతుంది. ఇన్‌ఫెక్షన్‌ల బారినపడే ప్రమాదం తప్పుతుంది.

### మంచి కొలెస్ట్రాల్

పచ్చి కొబ్బరిని తరచూ తీసుకోవడం వల్ల శరీరంలో మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. దాంతో రక్తంలో ఎలాంటి మలినాలు ఏర్పడవు. గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

### జీర్ణ శక్తి

పచ్చి కొబ్బరిలో పీచు పదార్థం (ఫైబర్) ఎక్కువగా ఉంటుంది. కాబట్టి తిన్న ఆహారం త్వరగా జీర్ణమవుతుంది. దాంతో జీర్ణ సమస్యలు కూడా త్వరగా రావు. అలాగే మలబద్ధకం సమస్య కూడా తగ్గుతుంది.

### అదుపులో థైరాయిడ్

చాలా మంది థైరాయిడ్ సమస్యతో బాధ పడుతూంటారు. ఇలాంటి వారికి పచ్చి కొబ్బరి బాగా సాయపడుతుంది. పచ్చి కొబ్బరిలో ఉండే పోషకాలు థైరాయిడ్ ను తగ్గిస్తాయి.

### మెదడు ఆరోగ్యం

తరచూ పచ్చి కొబ్బరి తినడం వల్ల మెదడు ఆరోగ్యంగా పని చేస్తుంది. అల్జీమర్స్ లాంటి సమస్యలు రాకుండా ఉంటాయి.

### పిల్లల ఎదుగుదలకు

ఎదిగే పిల్లలకు పచ్చి కొబ్బరి చాలా మేలు చేస్తుంది. పచ్చి కొబ్బరిలో వారికి కావాల్సిన పోషకాలు అందుతాయి. దాంతో పిల్లల్లో ఎదుగుదల చక్కగా ఉంటుంది. రక్త హీనత సమస్య తగ్గుతుంది. అలాగే చిన్న వయసులోనే ఎముకలు, కండరాలు గట్టిపడతాయి. కావాల్సిన శక్తి లభిస్తుంది.

### చర్మం, కేశాల ఆరోగ్యం

పచ్చి కొబ్బరి తరచూ తినడం వల్ల చర్మం, కేశాలు ఆరోగ్యంగా ఉంటాయి. చర్మం కాంతివంతమవుతుంది. వృద్ధాప్య ఛాయలు దరి చేరకుండా ఉంటాయి. జుట్టు రాలడం ఆగిపోతుంది.

## ఉపవాస వేళ ఇలా చేస్తే ఆరోగ్యకరం..!





**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
రోజు ఉపవాసం ఉండే భక్తులు కొన్ని సూచనలు పాటించాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఉపవాసం ద్వారా శరీరం డీటాక్సిఫికేషన్ అవడంతో పాటు బరువు పెరగకుండా చూసుకోవడం, జీవక్రియల వేగం పెరగడం వంటి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. అయితే ఆరోగ్యపరమైన సమస్యలు దరిచేరకుండా ఉపవాసం చేయడం మేలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. పండుగల సమయంలో ఉపవాస వేళ ఎంపిక చేసుకునే ఆహార పదార్ధాల విషయంలో జాగ్రత్త వహించాలి.
ప్రొటీన్ అధికంగా ఉండే ఆహారాన్ని ఉపవాస దీక్షకు ముందు ఉపవాసం ముగిసిన తర్వాత తీసుకోవాలి. ఎనర్జీని రోజంతా కొనసాగించేందుకు బాదం, పనీర్, కర్డ్, నట్స్ వంటివి తీసుకోవాలి. బాదంలో ప్రతి 30 గ్రాముల్లో 6 గ్రాముల ప్రొటీన్ ఉంటుంది. ఇవి ట్రాన్స్‌ఫాట్స్ లేకుండా, ఆరోగ్యకర మోనోఅన్‌శాట్యురేటెడ్ కొవ్వులను కలిగిఉంటాయి. బాదం గుండె ఆరోగ్యానికి మేలు చేయడంతో పాటు చర్మం మెరిసేందుకు, మధుమేహ నియంత్రణకు మేలు చేస్తాయి.
ఉపవాసం విరమించే క్రమంలో ముందుగా నీరు తీసుకుని ఆపై తేలికపాటి ఆహారం తీసుకోవాలి. ప్రొటీన్లు, ఫైబర్, ఆరోగ్యకర కొవ్వులతో కూడిన సమతులాహారం తీసుకోవాలి. పండుగ వేళ స్వీట్లు అతిగా తింటే రక్తంలో షుగర్ లెవెల్స్ పెరిగే ముప్పు ఉండటంతో డేట్స్ వంటి సహజమైన స్వీటెనర్స్ తీసుకోవడం మేలు. ఉపవాసం ఉండే సమయంలో శరీ
శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా చూసుకోవాలి. తగినంత నీరు తరచూ తీసుకోవాలి.

## హెల్దీ పావ్‌బాజీ ఇలా ట్రై చేయండి..!

**న్యూఢిల్లీ ,నేటిధాత్రి:**
పావ్‌బాజీ అంటే పిల్లలు, పెద్దలు అందరూ ఇష్టంగా తింటారు. అయితే ఇందులో వెన్న అధికంగా వాడటంతో పోషకాహార విలువల పరంగా దీనికి తక్కువ రేటింగ్ ఇస్తారు. దీన్ని తరచూ తింటే బరువు పెరగడం నుంచి అనేక ఆరోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం ఉంది.
అలాగని మన ఫేవరెట్ స్ట్రీట్ ఫుడ్‌ను పూర్తిగా పక్కనపెట్టాల్సిన పనిలేదు. ఎప్పుడైనా ఒకసారి పావ్‌బాజీని ఎంజాయ్ చేయవచ్చు. అయితే ఇంట్లోనే పావ్‌బాజీని తయారుచేసుకుని తీసుకుంటే ఎలాంటి సంకోచం లేకుండా ఎంచక్కా తినేయవచ్చు. రుచితో రాజీపడకుండానే పావ్‌బాజీని ఆరోగ్యకరమైన స్నాక్‌గా మనం ప్రిపేర్ చేసుకోవచ్చు.
స్ట్రీట్‌ఫుడ్‌లో పావ్‌బాజీ తయారీలో అధికంగా నెయ్యి, వెన్న వాడుతుంటారు. వీటిలో ఉండే అనారోగ్యకర కొవ్వులు శరీరానికి హాని చేస్తాయి. మైదాతో దీన్ని చేయడం వల్ల కొలెస్ట్రాల్ పెరగడం, బరువు పెరగడం వంటి ఆరోగ్యపరమైన సమస్యలు ఎదురవుతాయి. వీటన్నింటికీ చెక్ పెడుతూ టేస్టీ స్నాక్‌గా పావ్‌బాజీని ఇంట్లోనే ఇలా తయారుచేసుకుంటే ఎలాంటి సమస్యలు ఎదురవకుండా ఫేవరెట్ స్నాక్‌ను ఎంజాయ్ చేయవచ్చు.



**వెన్న వాడకాన్ని తగ్గించాలి**
**అధికంగా కూరగాయల వాడకం**
**మైదా బదులు గోధుమ పిండితో పావ్స్**
**ఉప్పు వాడకం తగ్గించాలి**
**సలాడ్‌తో కలిపి సర్వ్ చేయాలి**

## ఈ ఆహారంతో ఒత్తైన జుట్టు మీ సొంతం

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
ఆరోగ్యకరమైన ఒత్తైన వెంట్రుకలు కావాలని కోరుకోని వారుండరు. కొందరికి సహజంగా ఒత్తైన జుట్టు వస్తే మరికొందరు అందుకోసం చేయని ప్రయత్నం అంటూ ఉండదు. కేశ సంపద పెంచుకునేందుకు చాలామంది కేశ సంరక్షణ ప్రోడక్ట్స్‌పై పెద్దమొత్తంలో ఖర్చు చేస్తుంటారు.
అయితే కృత్రిమ ప్రోడక్ట్స్‌ను వాడటం కంటే సహజ ఉత్పత్తులు, పదార్ధాలతో ఒత్తైన జుట్టును సొంతం చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. కొన్ని ఆహార పదార్ధాలతో మన వెంట్రుకల ఆరోగ్యాన్ని సంరక్షించుకోవచ్చు. గుడ్ల నుంచి తృణధాన్యాలు, పాలకూర వంటి ఎన్నో ఫుడ్స్ కేశ సంరక్షణకు ఉపయోగపడతాయి. ఎగ్స్ ఆరోగ్యకరమైన కేశ సంపదను సమకూరుస్తాయి. ఎగ్స్‌లో ఉండే విటమిన్ ఏ, ఈ, బయోటిన్, ఫోలెట్ ఒత్తైన జుట్టుతో మెరిసేలా చేస్తాయి. వీటిని ఆహారంలో భాగం చేసుకోవడం, లేదా హెయిర్ మాస్క్‌లా వాటిని అప్లై చేయడం ద్వారా మెరుగ్గైన ఫలితాలు పొందవచ్చు. ఒత్తైన కేశాలను పొందాలంటే ఎలాంటి ఆహారం తీసుకోవాలాంటే..



**ఎగ్స్**
**నట్స్**
**పాలకూర**
**ఉసిరి**
**డైరీ ప్రోడక్ట్స్**

## మొక్కల ఆధారిత డైట్‌ను ఇలా సెట్ చేసుకోండి..!

**న్యూఢిల్లీ ,నేటిధాత్రి:**
ప్లాంట్ బేస్డ్ డైట్ పేరుకు తగ్గట్టే మొక్కల నుంచి సేకరించిన ఆహారం ఆరోగ్యానికి మేలైనదని పలువురు ఈ డైట్‌ను ఫాలో అవుతుంటారు. మాంసం, పౌల్ట్రీ, డైరీ ఉత్పత్తులను పక్కనపెట్టి మొక్కల ఆధారిత ఆహారాన్ని ఎంచుకునే వారు పెరుగుతున్నారు. ఈ తరహా ఆహార నియమాలను అనుసరించేవారు వారానికి తగిన ప్రణాళికతో ముందుకెళితే ఆహార పదార్ధాల ఎంపిక సులువవుతుంది.
వీక్లీ మీల్ ప్లాన్ రూపొందించుకుని అందుకు అనుగుణంగా అవసరమైన పదార్ధాలు, సామాగ్రిని సిద్ధం చేసుకోవాలి. వారంలో ప్రతి రోజూ బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్‌కు ఏమేం తీసుకోవాలో ఎంపిక చేసుకోవడం మేలు. ఈ క్రమంలో పలు రకాల పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, పప్పు ధాన్యాలు, మొక్కల ఆధారిత ప్రొటీన్లను భాగం చేసుకోవాలి. వారానికి సరిపడా అవసరమైన వస్తువులను కొనుగోలు చేసేందుకు లిస్ట్ తయారుచేసుకోవాలి.



తాజా సరుకులను, తోఫు, లెంటిల్స్, నట్స్ వంటి మొక్కల ఆధారిత ప్రొటీన్‌లను సిద్ధం చేసుకోవాలి. ఇక ప్రాసెస్డ్ ఫుడ్ స్థానంలో పండ్లు, కూరగాయలు, హెూల్ గ్రెయిన్స్, నట్స్, సీడ్స్‌ను ఎంపిక చేసుకోవాలి. మీరు తీసుకునే మొక్కల ఆధారిత ఆహారంలో శరీరానికి అవసరమైన ప్రొటీన్, ఐరన్, క్యాల్షియం, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్ బీ12 వంటి పోషకాలు ఉండేలా చూసుకోవాలి.

## లెమన్ వాటర్ ఆరోగ్యానికి మేలు చేసినా పరిమితి మించితే..!

**న్యూఢిల్లీ ,నేటిధాత్రి:**
రోజూ ఉదయాన్నే గోరువెచ్చని నీటిలో నిమ్మరసం తీసుకుంటే బరువు తగ్గడం, జీర్ణవ్యవస్థ మెరుగవడడం నుంచి విటమిన్ సీ అందడం వరకూ ఎన్నో ఆరోగ్య ప్రయోజాలు ఉన్నాయని చెబుతుంటారు. అయితే లెమన్ వాటర్‌ను మితంగా తాగుతూ ఆరోగ్య సమస్యలను బ్యాలెన్స్ చేస్తూ ఉండాలని అతిగా తీసుకుంటే ఆరోగ్యానికి అనర్ధదాయకమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నిమ్మరసం అతిగా తాగితే గ్యాస్, అసిడిటీ సమస్యలు ఉన్నవారికి మరింత ఇబ్బంది ఎదురవుతుంది.
నిమ్మకాయల్లో సిట్రిక్ యాసిడ్ ఉండటంతో ఎక్కువగా తీసుకుంటే అసిడిటీ లెవెల్స్ పెరిగి జీర్ణసమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఇక లెమన్ వాటర్ రుచిగా ఉన్నా పంటి ఆరోగ్యానికి ఇది మంచిది కాదు. రోజూ నిమ్మరసం తీసుకుంటే అందులో ఉండే ఆమ్లాలు పన్నును మరింత సెన్సిటివ్‌గా మార్చుస్తాయి. ఎనామిల్‌ను కాపాడుకునేందుకు నిమ్మరసాన్ని తరచూ తీసుకోకుండా జాగ్రత్తపడాలి. లెమన్ వాటర్ తీసుకుంటే శరీరం డీహైడ్రేషన్‌కు లోనవదని చెబుతుంటారు. ఇది నిజమే అయినా నిమ్మరసం అధికంగా తీసుకుంటే ఇందుకు విరుద్ధమైన ఫలితాలు కనిపిస్తాయి. నిమ్మరసంలో ఉండే డీటాక్సిఫైయింగ్ పదార్ధాలతో శరీరంలో కీలక ఎలక్ట్రోలైట్స్ విసర్జించబడి డీహైడ్రేషన్‌కు దారితీస్తుంది. ఇక లెమన్



వాటర్‌లో ఆమ్లాలు ఎక్కువగా ఉండటం వల్ల దీన్ని అధికంగా తీసుకుంటే ఎముకల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. నిమ్మరసాన్ని మితంగా తీసుకుంటే ఈ ఇబ్బందిని అధిగమించవచ్చు. నిమ్మరసం తీసుకుంటే కొందరిలో అల్సర్, హార్ట్‌బర్న్ వంటి ఇబ్బందులు తలెత్తవచ్చు. ఏదైనా లెమన్ వాటర్ పూర్తి ప్రయోజనాలను పొందాలంటే పరిమిత మోతాదులో తీసుకుంటూ సమతూకం పాటించడం మేలని నిపుణులు సూచిస్తున్నారు.

## మెగ్నీషియం లోపిస్తే శరీరంలో ఏం జరుగుతుంది..

### ఈ లోపానికి చెక్ పెట్టాలంటే..!

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
సమతులాహారం లోపిస్తే శరీరం పలు వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు లోనవుతుంది. హైపోమెగ్నీషిమియాగా పేరొందిన మెగ్నీషియం ) లోపంతో ప్రపంచవ్యాప్తంగా పెద్దసంఖ్యలో ప్రజలు బాధపడుతున్నారు. కండరాలు, నాడీ వ్యవస్థ పనితీరు, ఎనర్జీ ప్రొడక్షన్, ఎముకల ఆరోగ్యానికి మెగ్నీషియం తగిన మోతాదులో ఉండాలి.
మెగ్నీషియం లోపం తలెత్తితే ఒళ్లు నొప్పులు, తీవ్ర అలసట, బలహీనత, నీరసం, గుండె దడ, వాంతులు, వికారం, కుంగుబాటు, ఆస్టియోపొరోసిస్ వంటి లక్షణాలు వేధిస్తాయి. మెగ్నీషియం లోపాన్ని నివారించేందుకు ఆహారంలో మెగ్నీషియం తీసుకోవాలి. ఇది శరీరంలో ఆమ్లాలను ప్రేరేపించి మెగ్నీషియంను శరీరం సంగ్రహించేలా చేస్తుంది. మెగ్నీషియంతో పాటు క్యాల్షియం సప్లిమెంట్లను తీసుకోవడం నిలిపివేయాలి.
తగినంత నీరు తీసుకుంటే మెగ్నీషియంతో పాటు పోషకాలను శరీరం సంగ్రహిస్తుంది. ఒత్తిడిని తగ్గించుకోవడం, విటమిన్ డీ తగినంత తీసుకోవాలి. సూర్యరశ్మి సోకేలా చూసుకోవడం ద్వారా శరీరం




మెగ్నీషియంను సంగ్రహించుకునేలా చూసుకోవచ్చు. ప్రేవుల ఆరోగ్యం బాగాఉంటే మెగ్నీషియం సహా పోషకాలను శరీరం మెరుగ్గా గ్రహిస్తుంది. ప్రేవు

# పసుపుదళం పండుగ- మహానాడు

గొప్పవేడుక...మే 27,28 తేదీల్లో ఆన్ లైన్ లో జరగబోయే తెలుగుదేశం పార్టీ మహానాడు నవశకానికి, యువ నాయకత్వానికి నాంది కాబోతుంది.ప్రజలకోసం, ప్రజలతోనే సిద్ధాంతంతో 1845 క్రస్టర్ల ద్వారాఆధునిక సాంకేతికతతో తెలుగుదేశం పార్టీని మరింత ప్రజలకు చేరువ చేసేందుకు యువ నాయకుడు టీడీపీ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్ ఆలోచనలకు కార్యరూపమే హైబ్రిడ్ మహానాడు. ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా భావించే తెలుగుదేశం పార్టీ ఇంధన పొదుపు సూత్రాన్ని పాటిస్తూ మహానాడు కార్యక్రమాన్ని ఆన్‌లైన్‌లో నిర్వహించడం స్ఫూర్తిదాయకం. తెలుగుదేశం పార్టీ చరిత్రాత్మక వైభవాన్ని స్మరించుకుంటూ, పార్టీ భవిష్యత్తును మరింత దృఢంగా నిర్మించుకునేందుకు మహానాడు వేదిక కీలకం కానుంది. టీడీపీ కుటుంబ సభ్యుల ఆత్మీయ కలయికైన మహానాడు అభివృద్ధి సంకల్పాలకు నాంది కానుందనడంలో సందేహం లేదు. “మహానాడు” అనగానే ప్రతి ఒక్క పసుపు సైనికుడి గుండెల్లో ఒక ప్రత్యేకమైన భావోద్వేగం ఉప్పొంగుతుంది. అది కేవలం ఒక సభ కాదు... లక్షలాది మంది తెలుగుదేశం కుటుంబ సభ్యులు ఒక్కటిగా కలుసుకునే ఆత్మీయ వేదిక. సంవత్సరమంతా పార్టీ కోసం శ్రమించే కార్యకర్తలు, నాయకులు, అభిమానులు అందరూ ఒకే చోట చేరి తమ అనుబంధాన్ని పంచుకునే మహోత్సవం. దేశం నలుమూలల నుంచే కాదు, విదేశాల్లో ఉన్న పసుపు సైనికులు కూడా ఎంతో ఆతృతగా ఎదురుచూసే అపూర్వమైన సందర్భం “మహానాడు”. మహానాడు అంటే కేవలం సమావేశం కాదు... అది భావోద్వేగాల కలయిక, చారిత్రాత్మకమైనటువంటి నిర్ణయాలు తీసుకోవడం, ప్రజల శ్రేయస్సుకే పెద్దపీట వేయడం, ఆశయాల ఆవిష్కరణ, పార్టీ పట్ల ప్రేమాభిమానాల ప్రతిబింబం. నాయకుడిని దగ్గరగా చూసే అవకాశం, తోటి కార్యకర్తలతో ఆత్మీయంగా కలిసే క్షణాలు, పార్టీ చరిత్రను గుర్తుచేసుకునే స్ఫూర్తిదాయకమైన వేళలు అందులో దాగి ఉంటాయి. అయితే దేశ పరిస్థితులు, రాష్ట్ర పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ప్రజల ఆరోగ్యం, భద్రతలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశంతో దేశ ప్రధాని నరేంద్రమోదీ ఇచ్చిన పిలుపును గౌరవిస్తూ, ప్రజల సంక్షేమమే ఎప్పుడూ ముందుంటుందని నమ్మే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు వర్చువల్ మహానాడు నిర్ణయం ఎంతో భారమైన హృదయంతో పసుపు సైనికులు అంగీకరించక తప్పడం లేదు.

వ్యక్తిగత ఆనందాలకంటే ప్రజల ప్రాణాలే ముఖ్యమని భావించే నాయకత్వం మా తెలుగుదేశం పార్టీ సొంతం. మహానాడు ప్రత్యక్షంగా జరగకపోయినా... ప్రతి పసుపు సైనికుడి గుండెల్లో అదే ఉత్సాహం, అదే నిబద్ధత, అదే అభిమానంతో మహానాడు స్ఫూర్తి చిరస్థాయిగా నిలిచిపోతుంది.

### నాడు తెలుగు ప్రజల గౌరవంకోసం ఎన్టీఆర్..

నేడు తెలుగు ప్రజల అభివృద్ధి మా హక్కు -- ప్రజల కోసం పనిచేయడమే మా లక్ష్యం అంటూ చంద్రబాబు నాయుడు... రేపటి తెలుగు రాష్ట్రాల నవశకంకోసం యువతలో దూకుడు తీసుకొచ్చిన ప్రస్తుత యువనాయకుడు నారా లోకేష్ తో తెలుగు దేశం కీర్తి పతాకం ప్రపంచ వ్యాప్తంగా రెపరెప లాడుతున్న నేపథ్యంలో జరుగుతున్న మహానాడు కోసం తెలుగుదేశం కార్యకర్తలు ఆత్రంగా ఉన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత ఇప్పటి వరకు జరిగిన 33 మహానాడులు ఒక ఎత్తు అయితే యువనాయకుడు, యువతకు మార్గదర్శి తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక అధ్యక్షుడు నారా లోకేష్ నేతృత్వంలో జరగబోతున్న మహానాడు మరో ఎత్తు అనే చెప్పాలి. 1983 మే లోఎన్టీఆర్ సారథ్యంలో జరిగిన తొలి మహానాడు “ఎవర్ గ్రీన్ “గా నిలవగా నారా లోకేష్ నాయకత్వంలో జరగనున్న 34వ మహానాడు మరో నూతన అధ్యాయానికి నాంది కాబోతున్నది. తొలి మహానాడుతోనే తెలుగుదేశం పార్టీ జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకుంది. అయితే తెలుగుదేశం పార్టీ తొలి మహానాడు విశేషాలను ఇప్పటికీ ప్రత్యేకంగా చెప్పుకుంటారు. కొత్తతరం వారు ఆ మహానాడు ఎలా జరిగిందో తెలుసుకుని ఆశ్చర్యపోతుంటారు.

### “ మహానాడు”గా నామకరణం చేసిన ఎన్టీఆర్ !

టీడీపీని స్థాపించిన తొమ్మిది నెలల్లోనే ఎన్టీఆర్ అధికారం చేపట్టారు. ఆ తర్వాత పార్టీ సభను నిర్వహించాలని నిర్ణయించారు. దానికి ఎన్టీఆర్ మహానాడు అని పేరు పెట్టారు. కానీ ఆ పేరు అప్పటి టీడీపీ నేతలకు చాలా విచిత్రంగా అనిపించింది. మహానాడు అంటే సమావేశమా? వేడుకా? బహిరంగ సభా అని చాలా మంది నేతలకు అర్థం కాలేదు. హొకానీ ఎన్టీఆర్‌ను నేరుగా అడిగే ధైర్యం

## పసుపుదళం పండుగ..ఒక చరిత్ర.




ఎవరికీ లేదు. అయితే హొఏర్పాట్లు ప్రారంభమైన తర్వాత పసుపు పండుగ అని ప్రతివారికి అర్థమైంది. మహానాడు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగు సినిమా నటుడు నందమూరి తారక రామారావు జన్మదినం సందర్భంగా మే 28న తెలుగుదేశం పార్టీ చేసుకునే ఉత్సవం. మహానాడు అనేది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు సంబంధించి ప్రతీ సంవత్సరం జరిగే పార్టీ కార్యక్రమం. అసలు మహానాడు ఎందుకు వచ్చిందనేది చూస్తే.. చాలా చిత్రమైన వాతావరణం కనిపిస్తుంది. అప్పట్లో అంటే.. 1985లలో రెడ్డి సామాజిక వర్గం రాజకీయంగా పుంజుకునే ప్రయత్నం చేసింది. అప్పటికే కాంగ్రెస్‌కు దన్నుగా ఉన్న రెడ్డి సామాజిక వర్గంలో చీలికలు ఏర్పడి.. కొత్త పార్టీలు పుట్టుకువచ్చాయి. అలాకాదు.. అందరూ సమైక్యంగా ఉండాలంటూ.. రెడ్డి నాయకులు.. కర్నూలులో భారీ సభ నిర్వహించా రు. ఇది రెండు రోజుల పాటు జరిగింది. అంటే.. ఒక రకంగా.. ఇది రెడ్డి సామాజిక వర్గాన్ని కాంగ్రెస్ తనవైపు తిప్పుకొనేందుకు జరిగిన సభగా అప్పట్లో ప్రచారం జరిగింది. ఈ విషయం తెలిసిన ఎన్టీఆర్.. దీనికి పోటీగా.. అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యం ఇవ్వాలనే ఉద్దేశంతో మనం కూడా ఒక సభను ఏర్పాటు చేద్దాం.. అని పార్టీ ముఖ్యనాయకులకు సూచించారు. ఈ క్రమంలోనే అన్నగారి పుట్టిన రోజు మే 28న ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని భావించారు. అలా.. మహానాడు మొదలైంది. అయితే.. మహా అనే పేరు రావడం వెనుక కూడా అనేక తర్జన భర్జనలు వచ్చాయి. దీనికి మహా అనే పదం ఎందుకు వాడారనేది కూడా ఆసక్తి దాయకమే. మహా అంటే.. మొత్తం సమీకరణ అనే అర్థం ఉంది. అదేవిధంగా గంభీరంగా ఉన్న పదం కూడా. దీంతో అందరినీ కలుపుకొని పోయే ఏకైక పార్టీ ఇదేనని చెప్పాలన్న ఏకైక లక్ష్యంతో మహా పదాన్ని ఎంచుకున్నారు. ఇక, నాడు అనే పదం కేవలం కొందరు ఇచ్చిన సూచన మేరకు తీసుకున్నారు. ఇలా మహానాడు(అందరినీ కలుపుకొని పోయే రోజు) అనే అర్థంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఇక ఎన్టీఆర్ రాజకీయరంగ ప్రవేశం ఒక ప్రభంజనం. ఆయన నోట ప్రతిధ్వనించిన ఆత్మగౌరవ నినాదం ఒక బ్రహ్మాస్త్రం. “నేను తెలుగువాడిని, నాది తెలుగుదేశం పార్టీ” అంటూ ఎన్టీఆర్ స్థాపించిన పార్టీ తెలుగు వారికిహొ స్వర్ణయుగపు వైభవాన్ని ఇచ్చింది. దేశ రాజకీయాలలో సమూల మార్పులు తెచ్చింది. ప్రజల్లో రాజకీయ చైతన్యాన్ని తెచ్చింది. బడుగులకు అధికారాన్ని ఇచ్చింది. స్త్రీలకు సాధికారతను ఇచ్చింది.హొ దేశంలో జన సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టింది.

ఎన్టీఆర్ రూపంలో పేదలకు పట్టెడన్నం, కట్టుకోడానికి బట్ట, తలదాచుకోడానికి పక్కా ఇల్లు అందిస్తే... నారాచంద్రబాబు నాయుడు రూపంలో సామాన్యుడి కలలకు రెక్కలు తొడిగి ఆకాశాన్ని అందుకునే అవకాశాలను అందించింది తెలుగుదేశం. ప్రజలకు ఏం కావాలో సమకూర్చుతూనే... మరోపక్క ప్రజలకు అక్కరలేని ఫ్యాక్షనిజం, మత ఘర్షణలు, రౌడీయిజం, నక్సలిజం వంటి వాటిపై ఉక్కుపాదం మోపి అణిచేసారు చంద్రబాబునాయుడు.

అసాధారణ రాజకీయ ధురంధరుడు – ఆయనే టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు . ఆయన సారథ్యంలో జరుగుతున్న 26వ మహానాడు పెను సంచలనాలకు నాంది కానుంది.

పదిహేనేళ్ళు ముఖ్యమంత్రిగా,మరో పదిహేనేళ్లు ప్రతిపక్షనేతగా పనిచేయడం రాష్ట్ర చరిత్రలో ఇప్పటికీ రికార్డే! ఆయన సాధించిన విజయాల్ని తరచి చూస్తే వాటి వెనుక ఎన్నో త్యాగాలు, అవిశ్రాంత కృషి, క్రమశిక్షణ కనిపిస్తాయి.

అన్నేళ్లూ ఒకెత్తు – గడచిన ఐదేళ్లూ ఒకెత్తు :సుదీర్ఘ రాజకీయ జీవితంలో చంద్రబాబు అనేక ఆటుపోట్లు ఎదుర్కొన్నారు. కిందపడిన ప్రతిసారీ అంతే ఉత్సాహంతో పోరాటం ప్రారంభించి మళ్లీ గెలిచి చూపించారు.

ఆయనరాజకీయ ప్రస్థానంలో మొదటి నాలుగు దశాబ్దాలు ఒకెత్తు గడచిన ఐదేళ్లూ ఒకెత్తు. గతంలో ఎందరో కాకలు తీరిన నాయకులతో కలసి పనిచేశారు. మహామహా యోధుల్ని ఢీకొట్టారు. రాజకీయ పోరాటాలు, గెలుపోటములు ఆయనకు కొత్తకాదు. ఏమాత్రం రాజకీయ పరిపక్వత లేని జగన్ వంటి నాయకుడి ఐదేళ్ల పాలనలో... చంద్రబాబు గతంలో ఎన్నడూ లేనన్ని అవమానాలు, కక్షసాధింపులు ఎదుర్కొన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారుల ఆర్థిక మూలాల్ని, ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేందుకు జగన్ ఐదేళ్లూ విశ్వప్రయత్నం చేశారు. టీడీపీ నేతలు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి, అరెస్టు చేయించారు. భౌతిక దాడులు, హింసాకాండ యథేచ్ఛగా సాగాయి. జోగి రమేష్ మందీ మార్బలాన్ని వెంటేసుకుని చంద్రబాబు ఇంటిపైకే దండయాత్రకు వచ్చారు.

డీజీపీ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న టీడీపీ కేంద్ర కార్యాలయంపై వైఎస్సార్సీపీ మూకలు దాడికి తెగబడి, విధ్వంసం సృష్టిస్తే అప్పటి ప్రభుత్వం ఒక్కరిపైనా చర్యలు తీసుకోలేదు. చంద్రబాబు వయసు, రాజకీయ అనుభవానికి కనీస గౌరవం ఇవ్వకుండా వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేలు వెకిలి మాటలు, వ్యక్తిగత దూషణలతో చెలరేగిపోతుంటే నిరోధించాల్సిన జగన్ వెకిలి నవ్వులతో ప్రోత్సహించినా ఆయన సహించారు. చివరకు అసెంబ్లీలో తన భార్య వ్యక్తిత్వాన్నే కించపరిచేలా వ్యాఖ్యలు చేసేసరికి సహించలేక మళ్లీ ముఖ్యమంత్రిగానే సభలో అడుగుపెడతానని శపథం చేసి బయటకు వచ్చేశారు. ఆయనపై జగన్ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి 52 రోజులు జైల్లో పెట్టినా మౌనంగా భరించారు. ఇన్ని అవమానాలు, దాడులు ఎదురైనా చెక్కుచెదరని స్థైర్యంతో పోరాడి ఈ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ మూకల్ని మట్టికరిపించారు. పార్టీ చరిత్రలోనే అనన్య సామాన్యమైన విజయాన్ని నమోదుచేసి మరో 40 ఏళ్లకు సరిపడా పార్టీకి అవసరమైన జవసత్వాల్ని అందజేశారు.

టీడీపీ మహానాడు అంటే.. ఆ పార్టీ నేతలు, కార్యకర్తలకు ఓ ప్రత్యేకమైన అనుభూతి మిగులుతుంది. అధికారంలో ఉన్నా లేకపోయినా... మహానాడును టీడీపీ సంబరంగా నిర్వహిస్తూ ఉంటుంది. ప్రతిపక్షంలో ఉన్నా అధికారంలో ఉన్నా ప్రజల పక్షమైన తెలుగుదేశం పార్టీకి విశ్రాంతి అనేది లేదు. సమసమాజం నిర్మించబడి, పేదరికం లేని ఆనందకరమైన జీవితం ప్రతి తెలుగువాడికి అందించే వరకు జీవనదిలా, నిత్య చైతన్య ప్రవాహంలా చరిత్రను తనలో ఇముడ్చుకుంటూ ముందుకు పోతుంది తెలుగుదేశం. పసుపు అంటే ప్రజలకు శుభాన్ని ఇచ్చేది. పసుపు దళం అంటే ప్రజలకు భరోసా ఇచ్చేది. తెలుగుదేశం అంటే అప్రతిహత శక్తి ప్రసారిణి.



వాసంశెట్టి సుభాష్
కార్మికశాఖ మంత్రి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



# 30 లక్షల డిమాండ్.. ఏసీబీ వలలో తహసిల్దార్



నాలా కన్వెన్షన్ కోసం డబ్బులు డిమాండ్ చేసి పట్టుబడ్డ తహసిల్దార్ సుచరిత

- ఎకరాకు లక్ష చొప్పున 30 ఎకరాలకు 30 లక్షలు డిమాండ్ తహసిల్దార్ సుచరిత
- తాసిల్దార్ డ్రైవర్ డబ్బులు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు
- ఇంకా దర్యాప్తు కొనసాగిస్తున్నాం పూర్తి వివరాలు త్వరలో తెలియజేస్తాం ఏసిబి డీఎస్పి రంగారెడ్డి రేంజ్ ఆనంద్ కుమార్



శామీర్ పేట, నేటిధాత్రి:
నాలో కన్వెన్షన్ కోసం డబ్బులు డిమాండ్ చేసిన షామిపేట తహసిల్దార్ సుచరితను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. షామీర్పేట తాసిల్దార్ కార్యాలయంలో గత కొన్ని నెలలుగా విధులు నిర్వహిస్తున్న తహసిల్దార్ పై అవినీతి ఆరోపణలు వెలువత్తాయి. మంగళవారం అవినీతి నిరోధక శాఖ అధికారులు వలపన్ని తహసిల్దార్ సుచరిత డ్రైవర్ కు రూ. 2 లక్షలు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏసిబి డిఎస్పి రంగారెడ్డి రేంజ్ ఆనంద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. శామీర్పేట మండలం అలియాబాద్ గ్రామానికి చెందిన కొందరు రైతులు తమకు ఉన్న భూమి 30 ఎకరాలకు నాలా కన్వెన్షన్ చేయాలని తహసిల్దార్ సుచరితకు వినతి చేసుకున్నారు. 30 ఎకరాలకు 30 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని ఎకరాకు లక్ష రూపాయలు చొప్పున ఇస్తేనే నాలా కన్వెన్షన్ చేస్తానని సుచరిత రైతులకు చెప్పారు. అంత డబ్బులు ఇచ్చుకోలేము అని రైతులు తాసిల్దార్ కు మొరపెట్టుకున్నారు. విడతలవారీగా డబ్బులు ఇస్తేనే నాలా కన్వెన్షన్ చేస్తానని తహసిల్దార్ సుచరిత రైతులకు మధ్య ఒప్పందం కుదుర్చుకుంది. ఈ క్రమంలో అలియాబాద్ కు చెందిన రైతులు ఎసిబి అధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన ఏసీబీ అధికారులు రంగంలోకి దిగి మంగళవారం మధ్యాహ్నం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ డ్రైవర్ కు రైతులు రూ. 2 లక్షలు డబ్బులు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. తాసిల్దార్ కార్యాలయంలో పలు రికార్డులను తనిఖీలు చేశారు. తాసిల్దార్ పై ప్రశ్నల వర్షం కురిపించారు. ఇంకా విచారణ కొనసాగిస్తున్నామని ఏసీబీ డిఎస్పి ఆనంద్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ అధికారులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- యూరియా సరఫరాలో కేంద్రం విఫలం : తుమ్మల
- పంట వ్యర్థాలు కాల్చొద్దు.. కఠిన చర్యలు తప్పవు హెచ్చరిక

హైదరాబాద్, నేటిధాత్రి:
యూరియా సరఫరా విషయంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. యుద్ధ పరిస్థితుల ప్రభావంతో యూరియా సరఫరాలో అంతరాయం ఏర్పడిందని పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్‌కు ముందే పలుమార్లు కేంద్రాన్ని కోరినా సమస్య పరిష్కారం కాలేదన్నారు.
రైతులు పంట అవశేషాలను తగలబెట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సూచించారు. పంట వ్యర్థాలను కాల్చడం వల్ల భూసారం దెబ్బతింటుందని, నేలలోని పోషకాలు తగ్గిపోతాయని చెప్పారు. సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలు అందజేస్తామని తెలిపారు.
అలాగే పంట అవశేషాలను కాల్చినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాటిలైట్ సాంకేతికత ద్వారా పంట అవశేషాల దహనాన్ని గుర్తిస్తున్నామని తెలిపారు. రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.

# ప్రేయసి దూరం పెడుతుందని.. గొంతు కోసి హత్య

లక్ష్మీపురంలో మహిళ దారుణ హత్య.. ప్రియుడే నిందితుడు



- ఫోన్‌కాల్స్‌లో బిజీగా ఉంటోందని అనుమానం.. కాజీబుగ్గలో కత్తి కొని దాడి.
- వివరాలు వెల్లడించిన నర్సంపేట ఏసిపి రవీందర్ రెడ్డి




నర్సంపేట, నేటిధాత్రి:
వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం లక్ష్మీపురం గ్రామంలో సంచలనం సృష్టించిన మహిళ హత్య కేసును పోలీసులు కొన్ని గంటల్లోనే ఛేదించారు. వివాహేతర సంబంధం నేపథ్యంలో మరొకరితో చనువుగా ఉంటూ తనను దూరం పెడుతుందన్న అనుమానంతో ప్రియుడే కిరాతకంగా హత్య చేసినట్లు విచారణలో తేలింది. కేసు వివరాలను నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి మీడియాకు వెల్లడించారు.
ఏసీపీ రవీందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం లక్ష్మీపురం గ్రామానికి చెందిన తాళ్లపల్లి సుమలత భర్త మహేందర్ మృతి చెందిన తరువాత గ్రామానికే చెందిన పాండవుల సురేష్‌తో గత ఐదేళ్లుగా సన్నిహిత సంబంధం కొనసాగించింది. ఈ క్రమంలో సురేష్ తరచూ ఆమె ఇంటికి వెళ్లి వస్తుండేవాడు. ఒకసారి గ్రామస్తులు ఇద్దరినీ గమనించి సురేష్‌ను హెచ్చరించడంతో సుమలత అతడిని దూరం పెట్టినట్లు తెలిపారు. అయితే మూడు నెలల క్రితం ఇన్‌స్టాగ్రామ్ ద్వారా మరో వ్యక్తితో సుమలతకు పరిచయం ఏర్పడింది. ఈ విషయంపై సురేష్‌కు అనుమానం రావడంతో ఆమెను అనుసరిస్తూ హనుమకొండకు వెళ్లాడు. అక్కడ బస్టాండ్ సమీపంలోని యమునా లాడ్జి వద్ద మరో వ్యక్తితో కలిసి కనిపించడంతో ఆమెతో గొడవపడి కొట్టినట్లు విచారణలో వెల్లడైంది. అప్పటి నుంచి సుమలత పూర్తిగా దూరంగా ఉండటంతో సురేష్‌లో తీవ్ర అసూయ పెరిగిందని పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో సుమలతను హత్య చేయాలని ముందుగానే నిర్ణయించుకున్న సురేష్, మే 20న హనుమకొండకు రావాలని ఆమెను పిలిచాడు. ఇద్దరూ యమునా లాడ్జిలో కలుసుకుని సాయంత్రం వరకు అక్కడే ఉన్నారు. అనంతరం వరంగల్ బస్టాండ్‌కు చేరుకున్న తర్వాత సురేష్ తన బైక్ తీసుకొచ్చి, కాశిబుగ్గ ప్రాంతంలో రోడ్డుపక్కన కత్తి కొనుగోలు చేసినట్లు పోలీసులు తెలిపారు. తర్వాత సుమలతను బైక్‌పై తీసుకొని లక్ష్మీపురం వైపు బయలుదేరిన సురేష్, గ్రామ శివారులోని ఎస్సారెస్పీ చిన్న కాలువ సమీపంలో బైక్ ఆపి మాట్లాడుకుందామని నమ్మించి లోపలికి తీసుకెళ్లాడు. అక్కడ చీకటి ప్రాంతంలో ఆమెకు అనుమానం రాకుండా మాట్లాడుతూనే తన వద్ద దాచుకున్న కత్తితో గొంతు కోసి దారుణంగా హత్య చేసినట్లు వెల్లడించారు. అనంతరం మృతదేహాన్ని కాలువలో పడేసి అక్కడి నుంచి పరారైనట్లు తెలిపారు. కేసు విచారణలో భాగంగా నిందితుడి వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన కత్తి, రక్తపు మరకలు ఉన్న బట్టలు, మృతురాలి హ్యాండ్‌బ్యాగ్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడు పాండవుల సురేష్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఏసీపీ వెల్లడించారు. కేసు ఛేదనలో ప్రతిభ కనబరచిన దుగ్గొండి సిఐ సాయి రమణ, ఎస్సై రణధీర్, కానిస్టేబుల్ కుమార స్వామి, రంజిత్ లను ఏసీపీ అభినందించారు.

### అంతా ప్లాన్ ప్రకారమే సుమతల దారుణ హత్య

మద్యం మత్తులోకి వెళ్లిన తర్వాత సురేష్, తన వెంట తెచ్చుకున్న కత్తితో ఒక్కసారిగా సుమలతపై దాడి చేసి గొంతు కోసి హత్య చేశాడు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యాడు. మరుసటి రోజు స్థానికుల సమాచారంతో ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక ఆధారాలు, కాల్ డేటా, సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు సురేష్ తానే హత్య చేసినట్లు అంగీకరించాడని, హత్యకు వాడిన కత్తిని స్వాధీనం చేసుకున్నామని ఏసీపీ రవీందర్ రెడ్డి తెలిపారు.

# భూముల సర్వే కోసం లంచం తీసుకుంటూ పట్టుబడ్డ సర్వేయర్



జోగులాంబ గద్వాల, నేటిధాత్రి:
భూముల సర్వే చేయడానికి ఫిర్యాదుదారుడి నుంచి అధికారికంగా లబ్ధి చేకూర్చేందుకు లంచం తీసుకుంటూ జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండల సర్వేయర్ బ్రహ్మయ్య అవినీతి నిరోధక శాఖ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు.
తన భూమిని సర్వే చేయాల్సిందిగా మండల సర్వేయర్ బ్రహ్మయ్యను బాధితుడు ఆశ్రయించగా రూ. 10 వేలు లంచం డిమాండ్ చేశారు. లంచం ఇవ్వడం ఇష్టం లేని బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో పక్కా వ్యూహం మేరకు పట్టుకున్నారు. నిందితుడి నుంచి లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్న ఏసీబీ అధికారులు, ఆయనపై కేసు నమోదు చేసి తదుపరి విచారణ నిమిత్తం ఏసీబీ కోర్టుకు తరలించనున్నారు. అవినీతికి పాల్పడితే ఎంతటి వారైనా వదిలేది లేదని అధికారులు హెచ్చరించారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్



వర్ధన్నపేట, నేటిధాత్రి:
వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని నల్లబెల్లి గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ మంగళవారం సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు.
ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్న సర్పంచ్, వడ్ల కొనుగోళ్లు సకాలంలో పూర్తి చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని ఐకేపీ సిబ్బందిని ఆదేశించారు.ప్రస్తుతం ఎండల తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో హమాలీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి షేక్ హుస్సేన్, మాజీ ఉపసర్పంచ్ బిర్రు చంద్రయ్య, ఐకేపీ సిబ్బంది, హమాలీ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# రైతు గోస కాదు.. బీజేపీ గోస యాత్ర : సాంబయ్య



వరంగల్, నేటిధాత్రి:
పంటలు చేతికొచ్చే సమయంలో పెట్రోల్,డీజిల్ ధరలు పెంచి రైతులపై భారం మోపిందీ బీజేపీనేనని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాయపురం సాంబయ్య విమర్శించారు. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గుతున్నా దేశంలో ఇంధన ధరలు పెంచడం దుర్మార్గమన్నారు. తెలంగాణలో అధిక దిగుబడులు వచ్చినా కొనుగోలు, రవాణా సమస్యలతో రైతులు నష్టపోతున్నారని, రైతులపై కేంద్రం నిర్లక్ష్య వైఖరి వీడాలని డిమాండ్ చేశారు.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999